సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/

సోమవారం • 14 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 170 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



టోల్ తీస్తున్నారు

అందని ఆదేశాలు-ఆగని వసూళ్లు

విశాఖపట్నం/గాజువాక, న్యూస్‌లీడర్ : సంక్రాంతి పండుగకు ఊరెళ్లే ప్రజలకు ఊరట నిస్తూ రాష్ట్ర ప్రభుత్వం టోల్ ట్యాక్స్ వసూళ్లు నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు బహిరంగంగానే భేఖాతరవుతున్నాయి. పారిశ్రామికవాడ ఆగనంపూడి, షీలానగర్(పోర్ట్‌రోడ్డు)లోని టోల్‌ట్యాక్స్‌ల వద్ద బహిరంగంగానే వసూళ్లు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల గురించి ప్రశ్నించే వాహన చోదకులకు ఆదేశాలు అందలేదని ఒకరు చెబుతుండగా మరొకరు ప్రభుత్వ ఆదేశాలు రాష్ట్ర రహదారులకే పరిమితమని మరొకరు చెబుతున్నారు. ప్రభుత్వం ఆదేశాలిచ్చి వాహన చోదకులకు ఊరట కల్గించిందన్న ఆనందం కాస్త టోల్ వసూళ్లతో ఆవిరవుతుంది. నగరంలోని ఎన్ఎడి వద్ద పైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండటంతో వాహనాలను షీలానగర్ పోర్ట్ రహదారి గుండా మళ్లించారు. దీంతో వాహనాల రద్దీ అనూహ్యంగా పెరిగింది. దీంతో టోల్ ఆధాయం పెరిగింది. అంతటితో ఆగకుండా రేట్లును సయితం ఇష్టారాజ్యంగా పెంచారు. ఇవన్నీ చూసి

As per Andhra Pradesh G. O related to Tollgate Fee not to collect On 12th, 13th and 16th January 2019. But they collected the same as he not yet received any G.O.
10:09 am

చూడకుండా ప్రభుత్వం విడిచిపెట్టడంతో ఇప్పుడు ప్రభుత్వ ఆదేశాలను దిక్కరించే స్థాయికి కాంట్రాక్టర్లు ఎదిగారు. నేషనల్ హైవే అథార్టీ ఎటువంటి ఆదేశాలు జారీ చేయనందున అగనంపూడి టోల్‌ప్లాజాలో వసూళ్లు నిలిపివేయలేమని చెబుతున్నారు. ఈ టోల్‌ప్లాజా గుండా రాష్ట్ర రాజధానితో పాటు, తెలంగాణా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి. ఇక్కడ టోల్ వసూళ్లను నిలిపివేస్తూ ప్రభుత్వ ఆదేశాలు అమలు కావడం లేదు. ఆర్టీసి బస్సుల్లో సయితం టోల్‌ప్లాజా రుసుం టిక్కెట్లును వసూళు చేస్తున్నారు. రావాణాశాఖా మంత్రి ఇచ్చిన ఆదేశాలు కనీసం ఆర్టీసిలో సయితం అమలు కాకపోవడం సిగ్గుచేటం టున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బ్రాంధీ షాపుల కోసం జాతీయ రహదారులను సయితం గెజిట్ నోటిఫీకేషన్ ద్వారా డిస్ట్రిక్ లీడ్ రోడ్డులుగా మార్చుకుంది. అయినా

మిగతా 2లో



పంతంగి టోల్ ప్లాజా వద్ద ఉద్రిక్తత

విజయవాడ – హైదరాబాద్ ప్రధాన రహదారి వద్ద పంతంగి టోల్ ప్లాజా వద్ద ఆదివారం ఉదయం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వాలు టోల్ ట్యాక్స్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించినా....ఎన్‌హెచ్ఎఐ ఆదేశాలు రాలేదని టోల్ ప్లాజాల నిర్వాహకులు టోల్ వసూలు చేస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్వాహకులు, వాహనదారుల మధ్య వాగ్వాదంతో భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. కాగా పోలీసులు పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు.







పండగకు... పదండి పోదాం పల్లెకు...

సంక్రాంతికి ... రైట్ రైట్ • సొంతూర్లకు తరలివెళ్తున్న జనం

వేలాడుతూ రైళ్లు, బస్సుల్లో ప్రయాణం • రేట్లు పెంచేసిన ప్రయివేటు ఆపరేటర్లు

వినియోగదారులతో అన్ని దుకాణాలు కళకళ • కాకపుట్టిస్తున్న ధరలు

జీఎస్టీ,ఇతర పన్నులతో వినియోగదారులకు బాదుడు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మహావిశాఖ నగరంలో సంక్రాంతి సంబరాలు ఆరంభమయ్యాయి. ఇక్కడ వున్న వారు తమ తమ సొంతవూర్లకు పయనమౌతుండగా, వేరే ప్రాంతాల్లో వున్న ఇక్కడ వారు విశాఖకు తరలివస్తున్నారు. దీంతో రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్సు, విశాఖ విమానాశ్రయాల్లో తీవ్ర రద్దీ ఏర్పడింది. సంక్రాంతి పురష్కరించుకొని రైల్వే, ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా సర్వీసులు తిప్పుతున్నప్పటికీ అవి ఏ మూలకు చాలడం లేదు. దీంతో పలువురు ప్రయాణీకులు ప్రయివేటు వాహానాలను ఆశ్రయిస్తున్నారు. సందట్లో సడేమియా అన్నట్టుగా ప్రయివేటు ఆపరేటర్లు పెద్ద ఎత్తున ఛార్జీలు వసూళ్లు చేస్తున్నారు. అయితే అవసరం తమది కావడం, రద్ధీని దృష్టిలో పెట్టుకొని ప్రయాణీకులు కూడా ఏమాత్రం వెనక్కు తగ్గకుండా ఆయా ప్రయివేటు వాహానాల్లోనే ప్రయాణిస్తున్నారు. పలు వాహానాలు ప్రయాణీకులతో వేలాడుతూ రాకపోకలు చేయాల్సి వస్తోంది. అయినప్పటికీ కిక్కిరిసి ప్రయాణం చేయాల్సి వస్తోంది. గంటలు తరబడి నిరీక్షణ, ఆ తరువాత బస్సులు, రైళ్లలో రద్దీగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా విశాఖపట్నంలో విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు చెందినవారితో పాటు, మన రాష్ట్రం, ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉద్యోగం, చదువు, వ్యాపారం ఇతరత్ర కారణాలతో అత్యధిక మంది ఇక్కడ వున్నారు. అయితే ఆనవాయితీగా వారు సంక్రాంతికి తమ తమ స్వంత ప్రాంతాలకు వెళ్తారు. ఈ నేపథ్యంలో ఈ నెల 14,15,16 తేదీల్లో భోగి, సంక్రాంతి, కనుమ జరుగుతుండడం, ఆదివారం శెలవుదినం కావడంతో ఒక్క ఆదివారం నాడే పెద్ద ఎత్తున జనం తమ తమ ఊర్లకు తరలివెళ్లారు. దీంతో రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్సులో ఇసుకవేస్తే రాలినంత ప్రయాణికులతో కిటికిటలాడుతోంది.

షాపింగ్‌లతో బిజీబిజీ

ప్రధాన వాణిజ్యకేంద్రంగా బాసిల్లుతున్న మహావిశాఖనగరంలోని దాదాపు అన్ని దుఖాణాలు వినియోగదారులతో కళకళలాడుతోంది. సంక్రాంతి శోభ కొట్టిచ్చినట్టు కనిపిస్తోంది. పలు వస్త్ర, జ్యూయలరీ, గృహోపకరణ దుకాణాలు, సెల్ పాయింట్స్ ఇలా దాదాపు అన్ని దుకాణాల్లో వినియోగదారులు తాకిడి పెరిగింది. పలు ప్రముఖ దుకాణాల్లో వినియోగదారులు షాపులోపలికి వెళ్లి, తిరిగి రావడానికి గంటలు తరబడి వ్యవధి పడుతుండడం బట్టి రద్దీ ఏమేరకు వుందో అర్ధమౌతోంది. వినియోగదారులను ఆకట్టుకునేందుకు ఈ సారి దుకాణదారులు కూడా ఆకర్షణీయమైన సరుకు పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకురావడంతో వినియోగదారులు

మిగతా 2లో





సీతంపేటలో ఏరో స్పోర్ట్స్ ఫెస్టివల్

శ్రీకాకుళం (సీతంపేట) : శ్రీకాకుళం జిల్లా సీతంపేటలోని ఎన్టీఆర్ అడ్వంచర్ పార్కులో ఆదివారం ఉదయం ఏరో స్పోర్ట్స్ ఫెస్టివల్ ప్రారంబమైంది. ఏపీలోనే ప్రప్రథమంగా ఏరో స్పోర్ట్స్ ఫెస్టివల్‌కు శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేట చారిత్రాత్మక ఘట్టానికి సిద్ధమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.ధనంజయ రెడ్డి, శాసన సభ్యులు కె. వెంకటరమణ మూర్తి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తేటి శివశంకర్ హాజరైయ్యారు. ఏరో స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో విన్యాసాలు చూపరులను ఆకర్షిస్తున్నాయి. కాగా ఏరో స్పోర్ట్స్ ఫెస్టివల్‌ను ఆదివారం నుంచి 16వ తేదీ వరకూ అధికారికంగా నిర్వహిస్తున్నామని ఐటిడిఎ పిఓ ఎల్. శివశంకర్ తెలిపిన విషయం విదితమే. టూరిజం ప్రమోషన్ లో భాగంగా తొలిసారిగా సిక్కోలులో నిర్వహిస్తున్న ఈ ఫెస్టివల్ కోసం 6 పారామోటరింగ్ యూనిట్లు , 1 పవర్డ్‌హ్యాంగ్ గ్లైడర్, 2 హాట్ ఎయిర్ బెలూన్ యూనిట్లు, 1 పారా సెయిలింగ్, 3 రిమోట్ కంట్రోల్ ఫ్లైయింగ్ యూనిట్లు సిద్ధం చేశారు. దేశం నలుమూలల నుంచి 15 మంది పైలట్లు, 40 మంది సహాయక సిబ్బంది ఈ ఫెస్టివల్‌లో పాల్గొన్నారు. ప్రజల వీక్షణ కోసం పారామోటారింగ్, రిమోట్ కంట్రోల్ ఫ్లైయింగ్‌ను ఉదయం, సాయంత్రం అరగంటపాటు నిర్వహిస్తారు.



శ్రీశైలం లోయలోకి దూసుకెళ్లిన బస్సు



శ్రీశైలం : కర్నూలు జిల్లా శ్రీశైలం సమీపంలోని చిన్నారుట్ల వద్ద ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ ప్రైవేట్ బస్సు అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘాట్‌రోడ్డులో బస్సు ప్రహరీగోడను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. బస్సులోని 36 మంది ప్రయాణికులు ఈ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో ప్రమాదం జరిగినట్లు డ్రైవర్ తెలిపాడు.

బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ డివైడర్‌ను ఢీ కొనడంతో అదుపుతప్పిన బస్సు లోయలోకి దూసుకుపోయినట్టు చెబుతు న్నారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని సమీక్షిం చారు. ప్రయాణికులంతా మహా రాష్ట్రకు చెందిన వారు. ఎదురుగా చెట్టును ఢీకొని డివైడర్‌పై బస్సు వెనుకభాగం నిలిచిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ముగ్గురికి స్వల్పంగా గాయాలు అయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



మధురవాడ, న్యూస్‌లీడర్ : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసు కుంది. భీమిలి నుంచి నగరం వైపు బీచ్ రోడ్డులో దిచక్రవాహానంపై యువకులు వస్తున్న సమయంలో రుషి కొండ సమీపం వద్దకు వచ్చే టప్పటికి వాహానం అదుపు తప్పి చెట్టుకు ఢీకొని అక్కడికక్కడే ఇద్దరు యువకులు మృతిచెందారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనా

మిగతా 2లో



కటకటాలు పాలైన ఇంటి దొంగ

3లో

చైనా బొగ్గు గనిలో ఘోర ప్రమాదం

2లో

జగమే మాయ!



ఇద్దరు ఉగ్రవాదుల హతం



శ్రీనగర్: ఓ కరడు గట్టిన ఉగ్రవాది సహా మరో ఉగ్రవాదిని ఆదివా రం భద్రతా దళాలు హత మార్చాయి. వీరిలో అల్-బదర్ ఉగ్ర సంస్థకు చెందిన ఉగ్రవాది జీనత్-ఉల్-ఇస్లామ్ ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఇతనితోపాటు మృతి చెందిన షకీల్ దార్ అనే ఉగ్రవాది కలిసి గతంలో అనేక ఉగ్ర నేరాలకు పాల్పడ్డట్లు తెలిపారు. వీరు 2015 నుంచి ఈ ప్రాంతంలో కార్యకలాపాలు సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. అల్-బదర్ సంస్థను బలోపేతం చేసేందుకు గతేడాది నవంబరులో ఉగ్రవాది జీనత్-ఉల్-ఇస్లామ్.. హిజ్బుల్ ముజాహిదిన్ నుంచి ఈ సంస్థలో చేరాడని పోలీసులు వివరించారు. గ్రవాదులు ఓ ఇంట్లో దాగి ఉన్నారన్న సమాచారం మేరకు శనివారం సాయంత్రం కుప్వారా జిల్లా యారిపోరాలోని కత్‌పోరా ప్రాంతంలో నిర్బంధ తనిఖీలు పోలీసులు చేపట్టినట్లు తెలిపారు. "తొలుత ఉగ్రవాదులు భద్రతా దళాలపైకి కాల్పులు జరపడంతో ఎదురు కాల్పులు జరపాల్సి వచ్చింది.

ఆంధ్రా - కర్ణాటక సరిహద్దులో ఏనుగుల హల్‌చల్



భువనేశ్వర్: ఆంధ్రా-కర్ణాటక సరిహద్దు గుడివంక ప్రాంతంలో ఏనుగుల గుంపు బీభత్సం సృష్టిస్తోంది. సుమారు 25 ఏనుగులు పొలాల్లోకి వచ్చి తిష్ట వేశాయి. ఏనుగులు ఎప్పుడు గ్రామం మీద దాడి చేస్తాయోనన్న భయంతో గ్రామస్థులు గజగజ వణికిపోతున్నారు. సమాచారం అందడంతో రంగం లోకి దిగిన ఫారెస్టు అధికారులు.. టపాకాయలు పేల్చి ఏనుగులను కర్ణాటక లోని అడవిలోకి పంపే ప్రయత్నం చేస్తున్నారు. గతంలోనూ ఇలానే చేస్తే.. ఏనుగులు అడవిలోకి వెళ్లినట్టుగా వెళ్లి తిరిగి వచ్చేశాయి.

మానవ మనుగడకు మొక్కలు అవసరం

ఎలమంచిలి న్యూస్‌లీడర్: మానవుని జీవన ప్రమాణాలు పెంచేందుకు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు అంత అవసరమని యంగ్ స్టార్ యూత్ అధ్యక్షులు రమణ అన్నారు. ఎలమంచిలిపట్నంలో ప్రతి ఆదివారం స్వచ్ఛభారత్‌లో భాగంగా ఏదో ఒక చోట యంగ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరుగుతుం దన్నారు. ఈ వారం ప్రభు త్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

విండ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్



మల్కాపురం, న్యూస్‌లీడర్: 49 వార్డులో విండ్ బాల్ క్రికెట్ టోర్న మెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే గణబాబు మల్కాపురం జీవీఎంసి 49 వార్డు అల్లూరి సీతారామరాజు కాలనీలో సంక్రాంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ విండ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే పి .గణబాబు ఆదివారం ప్రారంభించారు ఈ కార్యక్రమం నకు 49 తెలుగుదేశం పార్టీ వార్డుఅధ్యక్షుడు మజ్జి సోమేష్ తెలుగుదేశం పార్టీ 49 వార్డు ఉపాధ్యక్షుడు మజ్జి మలినాయుడు 48 వార్డు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జి జైశంకర్, కాలనీ నాయకులు గోలగాని రాజు గోలగాని అప్పారావు స్థానికులు పాల్గున్నారు.

ఆలయ ప్రవేశం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా..

శబరిమల అంశంపై పంథా మార్చిన రాహుల్

న్యూఢిల్లీ: శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10 నుంచి 50 ఏళ్ల లోపు మహిళల ప్రవేశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తన ధోరణి మార్చుకున్నారు. గతంలో యువతుల ప్రవేశాన్ని సమర్థించిన రాహుల్, సంప్రదాయ నిషేధాన్ని కొనసాగించేలా ప్రజల వద్ద ఆమోదించదగ్గ కారణాలే ఉన్నాయని తాజాగా అన్నారు. దుబాయ్ పర్య టనలో ఓ కార్య క్రమంలో పాల్గొన్న ఆయన ఈ మేరకు స్పందించారు. "శబరిమల ఆల యంలోకి అన్ని వయసుల మహిళల ప్రవేశం విషయంలో ఇరు వర్గాల వాదనలు నేను పరిశీలించాను. వారు ఆలయంలోకి ప్రవేశించాలా వద్దా అనేది నేను చెప్పను. ఈ విషయాన్ని నేను ప్రజలకే వదిలేస్తున్నాను." అని రాహుల్ అన్నారు.సుప్రీంకోర్టు తీర్పు మేరకు అన్ని వయసుల మహిళలను ఆలయంలోకి అనుమతించాలని తొలుత రాహుల్ కేరళ ప్రభుత్వానికి మద్దతిచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న భాజపా సహా.. ఇతర హిందుత్వ సంస్థల వాదనలను ఖండించారు. అయితే, శబరి మల అంశంలో రాహుల్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఎన్నికల వ్యూహంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.



మినీ గోకులాల లబ్ధిదారులకు డిడిలు వాపసు

గొలుగొండ, న్యూస్‌లీడర్: మినీ గోకులాల నిర్మాణాలకు సంబంధించి నిబంధనల మారడంతో లబ్ధిదారులకు తిరిగి డిడిలను అధికారులు అందిస్తు న్నారు. మండలంలో మినీ గోకులాల నిర్మాణాలకు గత ఏడాది 219 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వాటిలో మొదటి విడతగా 128కి మంజూర య్యాయి. ఇందుకు లబ్ధిదారుడు వాటాగా పది శాతం చెల్లించాలని ప్రభు త్వం పేర్కొంది. గోకులాలకు కొత్త నిబంధనల మేరకు 30 శాతం వాటాగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో డిడిలు తిరిగి దరఖాస్తు దారు లకు అందిస్తున్నట్లు చెప్పారు. ఇదిలా ఉంటే కొంత మంది రైతులు డిడిలు తనకు వద్దని నిరాకరిస్తున్నారు. మినీ గోకులాలు అవసరమైన వారు నూతన నిబంధనలతో దరఖాస్తులు అందజేయాలని పశువైద్యాధికారి అశ్విని తెలిపారు.

టోల్‌తీస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

మార్చుకుంది. అయినా అగనంపూడిలో టోల్‌ప్లాజా రుసుం వసూళ్లకు ప్రభుత్వం ఇప్పటివరకూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీంతో ఇక్కడ కూడా బరితెగింపుకు తెగబడ్తున్నారు. అనధికారిక టోల్‌ప్లాజా వసూళ్ల కారణంగా కోట్లాది రూపాయలు టోల్ కాంట్రాక్టర్ల ఖజానాకు చేరిపో తుంది. ప్రభుత్వం తరుపున రవాణా శాఖామంత్రి కె అచ్చెంనాయుడు అదే శాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు నగరంలో చెల్లకుండా పోతున్నా పట్టిం చుకునే నాధుడే లేడంటున్నారు. దీంతో పండక్కి వెళ్లే వాహన చోదకులకు టోల్ చమురు వదులు తుంది. అమలు కాని ఆదేశాలిచ్చి ప్రభుత్వం వాహన చోదకులను వంచనకు గురిచేసిందన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ప్రభుత్వ ఆదేశాల అమలు కోరుతూ వాహన చోదకులు అనేక మంది టోల్ నిర్వాహకులతో వాదనలకు దిగుతున్నా ఫలితం శూన్యం. అమలు కాని ఆదేశాలిచ్చి ప్రభుత్వం అబాసు పాలవుతుండగా, వాహన చోదకులు పండగ వంచనకు గురవుతున్నారు.

పరేడ్ గ్రౌండ్స్‌లో పంతంగుల పండగ

హైదరాబాద్ : సంక్రాంతి పండగ నేపథ్యంలో తెలంగాణ టూరిజం శాఖ పలు వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా నేటి నుంచి మూ డు రోజుల పాటు అంతర్జాతీయ పతంగుల, మిఠాయిల వేడుకలు జరగనున్నాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే వేడుకల కోసం మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ అంతర్జాతీయ వేడుకలను నేడు ప్రారంభిం`సున్నారు. ఈ వేడుకలకు మొత్తం 20 దేశాల నుంచి సుమారు 42 మంది అంతర్జాతీయ స్థాయి పతంగుల ఆటగాళ్లు, 60 దేశవాళీ పతంగుల క్లబ్స్ సభ్యులు హాజరుకానున్నారు. ఇక అంతర్జాతీయ పతంగుల పండగకు అనుబంధంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ మిఠాయిల వేడుకల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన 2,500 మంది తయారు చేసిన 1200 రకాల స్వీట్ వెరైటీలను ప్రదర్శించడంతోపాటు అమ్మకాలు కూడా చేయనున్నారు. మిఠాయిల వేడుకల్లో 22 దేశాలకు చెందిన వారు కూడా పాల్గొంటున్నారు.

కోడి పందేలకు రంగం సిద్ధం

విజయవాడ: సంక్రాంతి సందర్భంగా 'పందెం కోడి' విడుదలకు సిద్ధమైంది. మూడు రోజుల పాటు పెద్దఎత్తున నిర్వహించటానికి ప్రయత్నిస్తున్నారు. అధికారుల ఆదేశాలను పక్కనపెట్టి జిల్లా వ్యాప్తంగా బరులను సిద్ధం చేశారు. కోడిపందేలు, పేకాట, చిత్తులాట వంటి జూదాలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే మామిడి తోటలను చదును చేసి చుట్టూ ఇనుప ఫెన్సింగ్, టెంట్లు వేసి బరులను సిద్ధం చేశారు. ఆదివారం నుంచే ప్రారంభించడానికి నిర్వాహకులు మంతనాలు చేస్తున్నారు.

యువకులు మృతి

(మొదటిపేజీ తరువాయి)

స్థలంలో ఉన్న కొంతమంది పిఎం పాలెం పోలీసులకు సమాచారం అందించడంతో సిఐ ఈ వెంకునాయుడు ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి ఎస్సై గణేష్ చేరుకుని సంఘటనకు గల కారణాలను తెలుసుకున్నారు.. అప్పుఘర్ ప్రాంతానికి చెందిన పండా ప్రవీణ్ (20), చింతపల్లి జేసురాజ్ (18), వాసవువానిపాలెం వీరిద్దరూ పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని ఎస్సై తెలిపారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. గాయాలపాలైన సాయికుమార్‌ను కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొగమంచులో ఘోర రోడ్డు ప్రమాదం...

ఐదురుగు మృతి

నైనితాల్: ఉత్తరప్రదేశ్‌లోని నైనితాల్ హైవేపై ఈ రోజు ఉదయం స్విఫ్ట్- ఎస్‌యూవీ ఢీకొన్నాయి. దట్టంగా కమ్ముకున్న పొగమంచు కారణంగా జరిగిన ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో రెండు కార్లు తునాతునకలైపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నైనితాల్‌కు చెందిన ముగ్గురు స్నేహితులు స్విఫ్ట్ వాహనంలో వెళుతుండగా రివర్స్‌లో వస్తున్న ఎస్‌యూవీ వీరి వాహనాన్ని బలంగా ఢీకొంది. దీంతో పెద్ద శబ్దమైంది. దీనిని విన్న చుట్టుపక్కవారు అక్కడికి చేరుకున్నారు. వీరు పోలీసులకు 108కు సమాచారం అందించారు. పోలీసులు తుక్కుతుక్కయిన వాహనాల నుంచి మృత దేహాలను వెలికితీసి, అంబులెన్స్‌లో ఆసుపత్రికి తర లించారు.

"గ్రేటర్" కాంక్రీట్ జంగిల్



- భూమిలో చుక్కనీరు ఇంకనివ్వరా?
- అండర్ కేబుల్ కోసం సిమెంట్ శ్లాబ్‌లు
- మానవతప్పిదంతోనే అనర్ధాలు
- ఇలాగైతే భూగర్భజలాలు హుళక్కే...!

విశాఖపట్నం,న్యూస్ లీడర్: చెప్పడానికే నీతులు తప్పా, ఆచరణలో అమలు చేయలేమని నిరూపిస్తోంది మహావిశాఖనగరపాలక సంస్థ.ఇప్పటికే నగరంలో జానెడు జాగా ఖాళీ వుంచకుండా ఎక్కడి పడితే అక్కడ బహుళ అంతస్థులు సైతం వెలుస్తుండడం, నగరంలో మట్టి ప్రదేశమే కనిపించకుండా అంతా సిమెంట్ ప్లాస్టింగ్‌తో మూసుకుపోతున్న సంగతి తెలిసిందే.అయితే నగరంలో స్థలాభావం, మనుషుల స్వార్ధ స్వప్రయోజనాలు మూలంగా వారు భవిష్యత్తును పక్కనపెట్టి ఇష్టాను సారంగా వ్యవహరి స్తున్న సంగతి తెలి సిందే. అయి తే దీన్ని కట్టడి చేయ డంతో పాటు, తాము ఆచ రించి.. పదుగురికి ఆద ర్శంగా నిలవాల్సిన జీవీ ఎంసీ అధికార యంత్రాంగం సైతం నిబం ధనలు తుంగలోకి తొక్కి వ్యవ హరించడం విశేషం. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో కూడా అధికారులు ముందుచూపు లేకుం డానే వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. నగరంలో జరుగుతున్న అం డర్ కేబుల్ పనులు ఒక్కసారి పరిశీలిస్తే మన జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం గొప్ప తనం ఏంటో తెలుస్తుంది. నగరంలోని చినవాల్తేరు, ఈస్ట్‌పాయింట్ కాలనీతో పాటు నగరంలోని అనేక ప్రాంతాల్లో చురుగ్గా అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు జరుగుతున్నాయి. ఇష్టానుసారంగా రోడ్లను తవ్వేయడం, మళ్లీ వాటిని కప్పేటప్పుడు సైడ్ డ్రైనేజీ వరకు కాంక్రీట్ మెటల్‌తో శ్లాబ్‌లా వేస్తుండడం గమనార్హం. దీని వలన రహదారి, కాలువ మధ్య వుండే చిన్నపాటి మట్టితో కూడిన స్థలం కూడా కానరావడం లేదు. వర్షం పడితే నీరు భూమిలోకి ప్రవేశించే అవకాశం లేకుండా పోతోంది. ఒక్క చుక్క అయినా భూమిలోకి దిగే అవకాశం లేకుండా ఏంచక్కా కాంక్రీంట్ జంగిల్‌గా మార్చేస్తుండడంతో అంతా ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికే తాగు నీటి సమస్యలతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయంటూ భూగర్భజలాల శాస్త్రవేత్తలు, మేధావులు సైతం హెచ్చరికలు చేస్తున్నారు. మరో వైపు ప్రభుత్వం నీరు, చెట్టు అంటూ అట్టహాస కార్యక్రమాలు చేపడుతోంది. అయితే ప్రచా రానికే తప్పా, వాటిని అమలు చేసే విషయంలో అటు ప్రభు త్వానికి గాని, ఇటు అధికారులకు గాని చిత్తశుద్ధి లేదనేది తెలుస్తోంది. విరివిగా ఇంకుడు గుంతలు తవ్వడం ద్వారా నీరు భూమిలో ఇంకించే ప్రక్రియ చేయాలంటూ ఎప్పటి నుంచో ప్రచారం చేస్తున్నారు. అలాగే కొత్తగా నిర్మించే భవనాల నిర్మాణాలకు అనుమతులు కోసం కూడా ఇంకుడు గొయ్యి కండిషన్‌లు పెట్టారు. అయితే అవి నిబంధనలే తప్పా, ఆచరణలోకి కాదన్నట్టు అధికారులే శెలవిస్తున్నారు. ముఖ్యంగా విశాఖ నగరంలో ప్రజలు చాలా కాలంగా తీవ్ర నీటిఎద్దడితో అవస్థలు పడుతున్నారు. పెరు గుతున్న జనాభాకు అనుగుణంగా ఇక్కడ ప్రజలకు జీవీఎంసీ తాగునీరు అందించలేకపోతున్నదనే చెప్పాలి. రాష్ట్రంలో వివిధ నదులు, రిజర్వాయర్‌ల నుంచి నీటిని విశాఖకు తరలిస్తున్న ప్పటికీ అవి ఏ మూలకు చాలడం లేదు. తాగు,సాగునీటితో పాటు పరిశ్రమలకు అవసరమయ్యే నీటిని అందించే విషయంలో ప్రతీసారి అవస్థలు తప్పడం లేదు. వేసవిలో ఈ ఇబ్బందులు మరింత రెట్టింపు అవుతాయి. ఈ నేపథ్యంలో నగరంలో నీటి నిల్వలు పెరిగేలా, భవిష్యత్తు తరాలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ కృషిచేయాల్సి వుంది. ఇలాంటి తరుణంలో అధికారులు సైతం చిత్తశుద్ధితో వ్యవహరించాల్సి వుంది. అండర్ కేబుల్ పనుల్లో పూర్తిగా కాంక్రీట్‌తో మూసేస్తే ఇక వర్షం నీరంతా కాలువలు,రోడ్లపై చేరి ఆఖరికి సముద్రంలో కలిసిపోవడం తప్పా, మానవాళికి ప్రయోజనం వుండదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు నగరంలో భూగర్భజలాల పరిరక్షణకు కృషిచేయాలని, ప్రభుత్వ అభివృద్ధి పనులు చేపడుతున్న సందర్భంలో పారదర్శకంగా, భవిష్యత్తు తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని పలువురు సూచిస్తున్నారు.





చైనా బొగ్గు గనిలో ఘోర ప్రమాదం

పైకప్పు కూలి 21 మంది దుర్మరణం

బీజింగ్: చైనా బొగ్గు గనిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వాయవ్య చైనా ప్రాంతంలోని ఓ గనిలో పైకప్పు కూలిపోవడంతో 21 మంది కూలీలు మరణించారని స్థానిక మీడియా ఆదివారం వెల్లడించింది. శనివారం సాయంత్రం షాంగ్జి ప్రావిన్సులో లిజియాగావ్ బొగ్గు గనిలో భూగర్భ ప్రాంతంలో 87 మంది కూలీలు పనిచేస్తుండగా, హఠాత్తుగా పైక ప్పు కూలిపోయింది. 19 మంది అక్కడికక్కడే మరణించగా, 66 మంది ప్రాణాలతో బయటపడ్డారు. వారిని సురక్షితంగా గని నుంచి బయటకు తీసుకువచ్చారు. అనంతరం సహాయక బృందం మరో రెండు మృత దేహా లను గుర్తించింది. ఈ ఘటనకు గల కారణాలపై విచారణ నిర్వహిస్తు న్నారు. ప్రపంచంలోనే బొగ్గు ఉత్పత్తిలో మొదటిస్థానంలో ఉన్న చైనాలో ఇలాంటి ప్రమాదాల గురించి తరచూ వార్తలు వస్తుంటాయి.



పదండి పోదాం పల్లెకు...

(మొదటిపేజీ తరువాయి)

పోటీపడి మరీ కొనుగోలు చేస్తున్నారు. మరో వైపు కిరాణా, ఫ్యాన్సీ దుకాణాలు కూడా వినియోగదారులతో కిటకిటలాడుతున్నాయి. పండగలకు పిండివంటలు చేసుకునేందుకు పెద్దఎత్తున సామగ్రి కొనుగోలు చేస్తున్నారు. అలాగే మహిళలు పలు సామగ్రి కొనుగోలు చేసేందుకు ఫ్యాన్సీ దుకాణాల వద్ద క్యూ కడుతున్నారు.

కాకపుట్టిస్తున్న ధరలు

సామాన్య రోజుల్లోనే భగ్గుమంటున్న ధరలు సంక్రాంతి వేళ మరింత కాకపుట్టిస్తోంది. వస్త్రాలు, జ్యుయలరీ, ఫర్నీచర్, నిత్యావసర వస్తువులు ఇలా ప్రతీ వస్తువు ధరల రెట్టింపు అయింది. పలు దుకాణదారులు ఆఫర్లు ఇచ్చినప్పటికీ, కొనుగోలు చేసేసరికి వినియోగ దారులు చెల్లించేది మాత్రం తడిసిమోపెడవుతోంది. అయితే సాంప్రదాయంగా వస్తున్న సంక్రాంతి వేడు కలను ఘనంగా నిర్వహించుకోవాలన్న ఉద్దేశ్యంతో ఖర్చుకు జంకకుండా వినియోగదారులు ఎంత ధరైనా సరే చెల్లించి వాటిని కొనుగోలు చేస్తున్నారు. మరీ ముఖ్యంగా జీఎస్టీ, ఇతరత్ర పన్నులు వినియోగదారుల జేబులు చిల్లులు చేస్తోంది.

తీవ్రమైన ట్రాఫిక్

నగరంలో ఒక పక్క ప్రయాణీకుల రద్దీ, మరో వైపు షాపింగ్‌లకు వెళ్లి వచ్చేవారి హడావిడీతో నగర రహదారుల్లో తీవ్ర రద్దీ ఏర్పడింది. సాధారణ రోజుల్లోనే ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్న మహానగరంలో ఇప్పుడు పండగ సందర్భంగా తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమౌతోంది. ముఖ్యంగా ఎన్ఏడీ కొత్తరోడ్డు వద్ద ఫ్లైఓవర్ పనులు చేపడుతుండడంతో ఇరుకు రహదారిలోనే ప్రయాణాలు చేయాల్సి రావడం, ఇదే ప్రధాన రహదారి కావడంతో ప్రయాణీకులకు ట్రాఫిక్ అవస్థలు తప్పడం లేదు. నగరంలో ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లాలంటే గంటల వ్యవధి పడుతోంది.

వీధుల్లో భోగి సందడి

తెల్లవారితే సోమవారం భోగి మంటలు ఏర్పాటు చేసేందుకు కుర్రకారు హుషారుగా పరుగులు తీస్తోంది. అన్ని ప్రాంతాల్లో పోటీపడి మరీ భోగి మంటలు పెద్దఎత్తున ఏర్పాటుచేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందు కోసం శాస్త్రోక్తంగా ఆదివారం అర్ధరాత్రి భోగి ప్రారంభించేందుకు స్థానిక యువజన సంఘాలు, పెద్దలు ఏర్పాట్లు చేశారు. భోగి రోజున ఆలయాలకు భక్తులు పెద్దఎత్తున దర్శించుకోనుం డడంతో పలు ఆలయాలు కూడా ముస్తాబౌతున్నాయి. నగరంలో ప్రముఖ దేవాలయమైన శ్రీ సింహాచలం లక్ష్మీనరసింహ స్వామివారి దేవాలయం, శ్రీకనకమహా లక్ష్మీ అమ్మవారి దేవస్థానం, సంపత వినాయక, కన్య కాప రమేశ్వరి, వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు నగరవ్యాప్తంగా వున్న శివాలయాలు, శ్రీషిర్డీ సాయిబాబా, ఇతరత్ర ఆలయాల్లో నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రావికమతం, న్యూస్‌లీడర్ 2019-20 విద్యా సంవత్సరానికి మరుపాక మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 10 నుంచి వచ్చే నెల 11 వరకూ ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ మొత్తం 80 సీట్లను మెరిట్ పద్దతిలో రిజర్వేషన్ వారీగా భర్తీ చేస్తామన్నారు. ఇందుకు ఈ నెల 10 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. మార్చి 31న పరీక్ష ఉంటుందన్నారు. ఏప్రిల్ 11న మెటిల్‌లిస్ట్, 15న ఎంపిక జాబితా ప్రకటిస్తామన్నారు. 17 నుంచి 19 వరకూ సర్టిఫికేట్లను వెరిఫికేషన్ చేస్తామన్నారు.

కటకటాలు పాలైన ఇంటి దొంగ

○ 19 తులాల బంగారం స్వాధీనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న క్రైమ్ ఏడీసీపీ సురేష్‌బాబు



ఎన్‌ఏడీ, న్యూస్‌లీడర్ : ఓ ఇంట్లో నమ్మకంగా పని చేస్తూ ఇంట్లో సొమ్మునే కొల్లగొట్టి ఎట్టకేలకు పోలీసులకు చిక్కిని ఇంటిదొంగ ఉదంతమిది. ఈ సందర్భంగా ఆదివారం కంచరపాలెం క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో వెస్ట్ జోన్ క్రైం విభాగంలో క్రైమ్ ఏడీసీపీ వి .సురేష్ బాబు వివరాలు తెలియచేశారు. మునగాల పూర్ణిమా (63) అనే వృద్ధురాలు సింహాచలం ప్రాంతంలో టీవీ టవర్ కాలనీలో ఒంటరిగా జీవనం సాగి స్తోంది. అయితే అదే అపార్ట్‌మెంట్‌లో నివా సం ఉంటూ, ఆమెకు సహాయకు రా లు గా పని చేయడానికి ఎ వరైనా ఉంటే కా వాలని చెప్పడంతో విజయనగరం జిల్లా గరివిడి ప్రాంతా నికి చెందిన పదిహేనేళ్ల బాలికను సహాయకారులుగా చేర్చుకున్నారు .ఇలా కొన్ని రోజులు తర్వాత ఆ వృద్ధురాలు వద్ద కొంత బంగారం, సొమ్ము ఉందని గ్రహించడంతో ఆమె కళ్లు బంగారంపై పడ్డాయి .అయితే ఆమె వ ృద్ధురాలు కావడంతో ఆమె వద్ద రకరకాల బంగార ఆభరణాలు ఎక్కువ ఉండటంతో దపదఫాలుగా దొంగిలించి తన పనిచేస్తున్న ఇంటి సమీపంలో ఉన్న ఓ ఫ్యాన్సీ స్టోర్ యజమానికి అప్పగించేసింది .అయితే గరివిడి ప్రాంతంలో ఓ ఫాన్సీ దుకాణంను ప్రారంభిస్తున్నానని దానికి బదులుగా నాకు ఫ్యాన్సీ వస్తువు కావాలని నమ్మబలికి ఆ షాపు యాజమాని వద్ద ఫ్యాన్సీ వస్తువులను తీసుకొని నిల్వ ఉంచింది. అయితే కొన్ని రోజుల తర్వాత ఆ వ ృద్ధురాలు ఇంట్లో బంగారం డైమండ్ నక్ లెస్ లేకపోవడంతో సమీపంలో పోలీసులకు ఆ వృద్దురాలు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగంలో దిగి విచారించగా ఆ ఇంట్లో పనిచేస్తున్న ఆ బాలికే నేరస్థురాలని తేల్చారు. ఏ మేరకు బాలికను ఆమెకు సహాయపడిన ఫ్యాన్సీ స్టోర్ యజమానిని పోలీసులు అరెస్ట్ వారి వద్ద నుండి 19 తులాల బంగారం స్వాధీనం చేసుకొని నేరస్తులను రిమాండ్ కు తరలించారు . ఈ కేసులో ప్రతిభ కనబర్చిన వెస్ట్ జోన్ క్రైమ్ విభాగం సీఐడి. నవీన్ కుమార్ ,గోపాలపట్నం పోలీస్ స్టేషన్ క్రైం ఎస్సై పి .తమ్మునాయుడు ,ఎఎస్సై కెవిఎస్ఎన్ మూర్తి ,సిబ్బంది టి సుధాకర్ ,ఎస్ సుజీ శ్వరీ , శామ్యూల్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు . ఈ సమావేశంలో వెస్ట్ జోన్ క్రైం ఏసీపీ ఫాల్గొనరావు,ఎస్సైలు మన్మథరావు, అర్ హెచ్ ఎన్ వి కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

వీసెజ్ అధికారుల నుంచి న్యాయం చేయండి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: విశాఖపట్నం స్పెషల్ ఎకనమిక్‌జోన్ అధికా రులు చేస్తున్న అన్యాయం నుంచి తనను రక్షించాలని రేణుకా మార్బుల్ ఇండస్ట్రీస్ ప్రొప్రైటర్ ఎన్ ఎల్ జోషి తెలిపారు. ఆదివారం వీజెఎఫ్ లో వీసెజ్ డావలెప్‌మెంట్ కమీషనర్ చేసిన అన్యాయాన్ని వివరిస్తూ మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994సం. లో వీసెజ్ నుంచి పరిశ్రమ నెలకొల్పడానికి అన్ని అనుమతులు పొందాన న్నారు. అయితే తనకు కేటాయించిన 2283.33స్క్వేర్ మీటర్ల అదే స్థలాన్ని గాయత్రి ఆటోమోబైల్ ప్రైవేటు లిమిటెడ్ కి కేటాయించి తనకు అన్యాయం చే శార న్నారు. ఈ విషయంపై జిల్లాకోర్టు, హైకోర్టు,ఆర్బిటరేటర్ల వద్ద వాదనలు పూర్తిఅయి తనకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. తనకి నష్టపరిహారం గా రూ.30,91000 చెల్లించాలని

బాధితుడు జోషి

వీసెజ్ కి ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. తక్షణమే గడువుతేదీ లోపు చెల్లించకపోతే వీసెజ్ మూవ్ బుల్ ప్రోపర్టీని స్వాదీనపరుచుకొమ్మని తనవద్ద కోర్టు ఆర్డరు వుందన్నారు. వీసెజ్ అధికారులు తనకు ఇవ్వవలసిన నగదు ఇవ్వడంలేదని, కనీసం కోర్టులో కౌంటర్ కూడా దాఖలు చెయ్యడంలేదని ఆవేధన వ్యక్తం చేశారు. తనకు వారినుంచి రికవరీ చేసుకునే సత్తా లేకపోవడంతో మీడియాపరంగా తెలుపుతున్నానన్నారు. జిల్లా కలెక్టర్ కల్పించుకుని తనకు న్యాయం చెయ్యాలని, కోర్టు ఆదేశాలను పరిగణలోకి తీసుకోవాలని వేడుకున్నారు.

జర్నలిస్టు రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

సమస్యల పరిష్కారానికి జనవరి 28న ఛలో తిరుపతి

రాష్ట్ర అధ్యక్షుడుగా గంట్ల శ్రీనుబాబు పేరు ఏకగ్రీవ తీర్మాణం



గోడ పత్రికను విడుదల చేస్తున్న శ్రీనుబాబు , విజేఎఫ్ సభ్యులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరే షన్ రాష్ట్ర మహా సభలు ఈ నెల 28, 29 తేదీలలో నిర్వహించను న్నట్లు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీను బాబు తెలిపారు. ఆదివారం సీతమ్మ ధార విజెఎఫ్ వినోద వేదికలో ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడు తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మహా సభల్లో చర్చించి పలు తీర్మాణాలు చేయడం జరుగుతుం దన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి వేలాది మంది జర్నలి స్టులు ఈ సభలకు హాజరవుతున్నట్లు తెలియ జేశారు. విశాఖ జిల్లానుంచి సుమారు 200 మంది జర్న లిస్టులు తిరుపతి వెళ్తున్నట్లు చెప్పారు. అర్బన్ అధ్యక్షులు పి నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించగల సత్తా ఒక ఫెడరేషన్‌కు మాత్రమే ఉందన్నారు. త్రి బెడ్ రూమ్ ఇళ్లకు సంబం ధించి మహా సభల్లో చర్చించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తామన్నారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యు లంతా మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో నగర కార్యదర్శి అనూరాధ, ఆర్గనైజింగ్ సెక్రట రీ రవికుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మురళీకృష్ణ, ఇరోతి ఈశ్వరరావు, సాంబశివరావు, ఆనందరావు, నారా యణరాజు, ఉదయ్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు. సంఘం జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ సౌజన్యంతో స భ్యులం దరికి నూతన వస్త్రాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోపలువురుజర్నలిస్టుల పాల్గొన్నారు.

నర్సీపట్నంలో మకరజ్యోతి మహోత్సవాలు



ఉత్సవాల నిర్వహణపై చర్చిస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్ నర్సీపట్నంలో స్వామి అయ్యప్ప ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక, సామాజిక సేవా కారక్యక్రమాలను నిర్వహించనున్నారు. మకరజ్యోతి మహోత్సవాలను ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు మంత్రి అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మహోత్సవాలను ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్నారు. సినీటీవీలనటులు, కొరియోగ్రాఫర్, గాయకులు, జబర్దస్త్ టీము సభ్యులైన సత్యదేవ్, గోపి, గణేష్, భాను, సత్యయామిని, శాంతిస్వరూప్, కార్తీక్ తదితరులు పాల్గంటారని నిర్వాహకులు తెలిపారు. 16వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రోషన్‌లాల్ ఆర్కెస్ట్రా జరగనుంది. 17వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పాటల పోటీలు, అంత్యాక్షరి, ముగ్గులు, ఫ్యాన్సీడ్రస్ పోటీలు నిర్వహించనున్నారు. అదే రోజు రాత్రి ఏడు గంటల నుంచి డైనమిక్ మెగా డ్యాన్స్ గైస్ బృంద సభ్యులైన చిరంజీవి శ్రీను, పహీమ్ తదితరులచే డ్యాన్స్ హంగమా కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా ఆదివారం మంత్రి అయ్యన్నపాత్రుడు నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేసి మకరజ్యోతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చర్చించారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

2రోజుల పసికందును ఆదుకున్న సీడ్ చైల్డ్



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ మల్కాపురంలోని సెంట్‌ఆన్స్ ఆసుపత్రిలో శనివారం రాత్రి ఒక 18 ఏళ్ల విధివంచిత, అవివాహిత తల్లి తన రెండు రోజుల బాబుని విధిని ఎదిరించలేక, తన బాబును చెత్తకుప్పల పాలు చేయకుండా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి ఆసుపత్రి ద్వారా సమాచారం అందించింది. వెంటనే స్పందించిన విశాఖ పట్నం సీడ్ చైల్డ్ లైన్ 1098 మల్కా పురం చేరుకుని త ల్లికి ధైర్యం ఇవ్వడాని ప్రయత్నంచేసింది. తదనం తరం వన్‌స్టాప్ సెంటర్ వారికి సమాచారం ఇవ్వగా వన్‌స్టాప్ సెంటర్ కార్యనిర్వాహణ అధికారి పద్మావతి ఆ తల్లికి అన్ని విధాలుగా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ద్వారా రక్షణ కల్పించి సమస్య పరిష్క రిస్తామని కౌన్సిలింగ్ చేయడం జరిగింది. బాబును తన ఇష్టప్రకారమే ఇచ్చేస్తున్నాని పోలీసుల సమక్షంలో రాతపూ ర్వకంగా ఇవ్వడంతో బాలుని మల్కాపురం పోలీసుల ద్వారా స్వాధీనం చేసుకొని. సీడబ్ల్యుసీ ఛైర్ పర్సన్ శ్యామలారాణి ఉత్తర్వులు మేరకు మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఆధీనంలోనీ శిశు గృహ సంరక్షణకు అందించారు

ఆటోను ఢీకొన్న కారు

10 మందికి గాయాలు




విజయనగరం,న్యూస్‌లీడర్ విజయనగరం జిల్లాలోని పూసపాటి రేగ మండలం కుమిలి వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న ఆటోను కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఆటో ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయ్యింది. 10మంది గాయపడ గా.. ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

జన్మభూమికి విశేష స్పందన

చింతపల్లి, న్యూస్‌లీడర్ ఏజెన్సీ లో జన్మభూమి మాఊరు కార్యక్ర మాలకు విశేష స్పందన లభించిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి మండలి సభ్యురాలు చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి 11 వరకు జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమాలను ప్రజలు ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవడం సంతోషకరమ న్నారు. ఎక్కడా వివాదాలు చోటుచేసుకోలేదన్నారు. ప్రజల నుంచి పలు సమస్యలపై వినతులు అధికంగా వచ్చాయన్నారు. ఎంపిడిఒలు ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు ఆన్‌లైన్ అప్‌లోడ్ చేశారన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికి పింఛన్ పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు.

ఘనంగా ఎస్‌సీఆర్‌డబ్ల్యూఏ సంక్రాంతి సంబరాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేష న్ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా అసోసియేషన్ సభ్యులకు మిఠాయిలు, చేరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు రిషి మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడూ కూడా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నామని తెలిపారు. అందులో భాగంగా స్వీట్స్,చేరుకులు అందజేసామని అన్నారు. జర్నలిస్టులకు వెల్ఫేర్ అందించ టంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముందు ఉం టాదాని అన్నారు. అన్ని విధాలుగా అసోసియేషన్‌కు సహాకారం అందిస్తున్నా రవీంద్రకు ముందుగా సంక్రాంతి కానుకలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ విశ్వనాథ్, ఉపా ధ్యక్షుడు అజయ్‌కుమార్, కార్యదర్శి సత్య,కోశాధికారి అశోక్ రెడ్డి,సహా కార్యదర్శి కిరణ్,సభ్యులు శరత్, బాలు,రాజా రావు, విజయ్ కుమార్, శ్రీనివాస్,వలి, వినోద్ పాల్గొన్నారు.

సీబీఐలో సంక్షోభం

రాజకీయ నాయకులు తమ అనుకూలమైన వ్యక్తులను నియ మించు కోవడం వల్లనే సీబీఐకి పంజరంలోని చిలుక అనే ముద్ర పడ్డది. ఈ రెండు జాడ్యాలకు అంతిమంగా బాధ్యత వహించాల్సింది రాజకీయ నాయకత్వమే. రాజకీయ నాయకత్వం నిజాయితీగా ఉం డాలి. సీబీఐ అధికారులు కర్తవ్య పారాయణులై ఉండాలి. దేశంలోని ప్రధానమైన దర్యాప్తు సంస్థపై నీలినీడలు ప్రసరించడం కొత్త కానప్ప టికీ, ఈ వ్యాధి ముదిరిపోవడం, రాజకీయ నాయకత్వంపై కూడా అనుమానాలు ప్రసరించడం తీవ్ర ఆందోళనకరం. సీబీఐ కేంద్రంగా దాదాపు మూడు నెలలుగా నెలకొన్న పరిణామాలు ఈ సంస్థ ప్రతి ష్ఠను పూర్తిగా దిగజార్చాయి. అలోక్ వర్మను హఠాత్తుగా సీబీఐ డైరె క్టర్ పదవిని నుంచి తప్పించడం వివాదాస్పదమైంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయన మళ్ళీ బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే ప్రధాని నేతృత్వంలోని కమిటీ ఆయనను బదిలీ చేయడం తాత్కాలిక డైరెక్టర్ మళ్ళా బాధ్యతలు చేపట్టం వేగంగా జరిగిపోయాయి. అలోక్ వర్మ నిర్ణయాలను తాత్కాలిక డైరెక్టర్ అతివేగంగా మార్చాడు. మళ్ళా అలోక్‌వర్మ బాధ్యతలు చేపట్టిన కొద్దికాలంలోనే గత బదిలీలు చేపట్టా డు. ఈయన తీసుకున్న నిర్ణయాలను ఇప్పుడు మళ్ళా తాత్కాలిక డైరెక్టర్ రద్దు చేశాడు. దేశంలోనే కీలకమైన దర్యాప్తు సంస్థలో చిన్న పిల్లల ఆటలాగా వ్యవహరించడం తీవ్ర అభ్యంతరకరం. స్వాతం త్ర్యం వచ్చి డెబ్బయి ఏండ్ల తర్వాత కూడా వ్యవస్థలు ఇంకా కుదుట పడలేదా? లేదా స్థిరపడిన వ్యవస్థలను నిర్వీర్యపరుస్తున్నారా? ఇది సీబీఐలోని గ్రూపుల వివా దం కాదనీ, సీబీఐ స్వతంత్రంగా పనిచేయ కుండా రాజకీయ నాయకత్వం అడ్డు తగులుతున్నదని ఆరోపణలు బలంగా ఉన్నాయి. సీబీఐకి, రాజకీయ నాయకత్వానికి మధ్య వివా దమైతే దానిని ఇంకా తీవ్రమైన విషయంగా పరిగణించాల్సిందే. ఒక్క సీబీఐ మాత్రమే కాదు, అనేక వ్యవస్థలు నిర్వీర్యమైపోతున్నాయనే ఆరోపణలు ఇటీవలికాలంలో వస్తున్నాయి. ఈ పరిస్థితికి రాజకీయ నాయకత్వమే బాధ్యత వహించక తప్పదు. సీబీఐ డైరెక్టర్‌గా ఉన్న అలోక్ వర్మ రెండవ స్థానంలో ఉన్న కీలక అధికారి రాకేశ్ అస్తానాపై చర్య తీసుకోవాలని భావించడంతో సీబీఐలో సంక్షోభం పతా కస్థాయికి చేరుకున్నది. రాకేశ్ అస్తానా గుజరాత్‌కు చెందిన అధి కారి. రాజకీయ నాయకత్వానికి సన్నిహితుడనే అభిప్రాయం ఉన్న ది. అతడిపై అవినీతి ఆరోపణలకు సంబంధించి ఎఫ్ఐఆర్ దాఖలైంది. అయితే ఉన్నతాధికారి కను క అతడిని అరెస్టు చేయడానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ఇందుకు ప్రభుత్వ అనుమతిని కోరినప్పుడు, కేంద్ర ప్రభుత్వం నిరాకరించింది. ఈ క్రమంలో వర్మ, అస్తానా మధ్య పరస్పరం అవినీతి ఆరోపణలు సాగాయి. ప్రధాని సముదాయించ ప్రయత్నించినట్టు, సాధ్యం కాపోవడంతో ఇరువురిని బదిలీ చేసినట్టు కనిపిస్తున్నది. కానీ అలోక్ వర్మను తొలిగించినప్పటికీ, తమపై బురద పడకుండా కేంద్రం జాగ్రత్తగా పావులు కదిపిందనే ఆరోపణలున్నాయి. కేంద్రం అలోక్ వర్మను బదిలీ చేయడం ద్వారా తొలిగించడం లేదనే విధంగా వ్యవహరించింది. అలోక్ వర్మతో పాటు అస్తానా ను కూడా తొలిగించింది. కానీ ఇరువురిని తొలిగించిన తదుపరి పగ్గాలు తీసుకున్న తాత్కాలిక డైరెక్టర్ అస్తానాపై దర్యాప్తు జరుపుతున్న అధికారులను బదిలీ చేయడం గమనార్హం.

మహిళా బిల్లుకు మోక్షం కలగదా...!!

మహిళా సాధికారతపై ఎప్పుడూ జరిగే సదస్సుల్లో ప్రధాని ఎన్నో మాటలు చెబుతారు. తల్లులు, సోదరీమ ణుల సాధికారత కోసం తన ప్రభుత్వ హామీలు, ఉద్దే శాల గురించి చాలా వినిపిస్తారు. కానీ ఈసారి రిజర్వే షన్ల పరిధి పెంచే సమయం ఆసన్నమైనపుడు దుష్యం తుడులాగే ఆయన కూడా ఇచ్చిన మాట మర్చిపో యారు. ఇది ఆశ్చర్యపోవాల్సిన విషయం కాదా? పార్ల మెంటులో ఈ పది శాతం రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చల్లో రెండు విషయాలు ప్రతి తెలివైన మహిళనూ ఆలోచించేలా చేశాయి. మొదటిది, దాదాపు పూర్తిగా యువకులకు ఉద్యోగాలు అందించడం, పురుషుల్లో అగ్రవర్ణ పేదల గౌరవానికి సంబంధించి ప్రాతినిధ్యం కల్పించడం. ప్రభుత్వ ఉద్యోగాలు లేదా కాలేజీల్లో మొ త్తం మహిళల్లో ఏడు, ఎనిమిది శాతానికి మించి ఎక్కువ మంది అర్హత సాధించలేకపోయారు. దీన్నిబట్టి వారికి చెప్పుకోదగ్గ ప్రయోజనం లేదని స్పష్టంగా తెలుస్తోంది. ఇక్కడ ఆశ్చర్యం ఏంటంటే.. సాహసికులైన పురుషుల కంటే ఎక్కువ సమస్యలు ఎదుర్కొని, అధికార పక్షాన్ని ఎదిరించి, ప్రమాదకరమైన ఉద్యమాల వార్తలను ప్రజల చెంతకు చేర్చిన సీనియర్ మహిళా జర్నలిస్టులు కూడా పది శాతం రిజర్వేషన్లు పెద్ద విషయం కానట్టు టీవీ చర్చల్లో దాన్ని పక్కన పెట్టారు. ఈ అంశంపై తమ అభి ప్రాయాలను గట్టిగా చెప్పాలన్న ఆలోచన పురుష యాం కర్లకు వచ్చుండకపోవచ్చు, కానీ మహిళా యాంకర్లకు కూడా రాలేదు. వ్యవసాయం, స్వయం ఉపాధి లాంటి వాటి కోసం ఉద్యమాలు జరిగినప్పుడు పార్లమెంటు నుంచి రోడ్డు మీద వరకూ కవరేజీలో మహిళ కనిపిం చకపోవడం చూస్తే మహిళలను నిర్లక్ష్యం చేయడం అనే అదే దేశ సంప్రదాయం మళ్లీ బహిర్గతమైనట్టుంది. ఈ మహిళలే తర్వాత వార్తల్లో ఆత్మహత్యలు లేదా పోలీసుల తూటాలకు బలైపోయిన మృతుల వితంతువులు, తల్లుల రూపంలో తెరపైకి వస్తారు. ఇక రెండో విషయం, పది శాతం రిజర్వేషన్లను దొడ్డిదారిన ఇంత హడావుడిగా తీసుకురావడం దురదృష్టకరం. కానీ పార్లమెంటులో రిజర్వేషన్లను కవర్ చేస్తున్న మీడియా ప్రభుత్వ ప్రక టనల రేటును సర్కారు 25 శాతం పెంచిందనే వార్తను కూడా కలిపి నడిపించాయి.

కరవమంటే కప్పకు కోపం, వదలమంటే పాము కు కోపం. ఈ వాక్యం ఉపయోగించడానికి కారణం రిజర్వేషన్ల గురించి కాస్త రుచించని నిజాన్ని కూడా అందరి ముందు ఉంచాలి అనుకోవడమే. దానిని మీడియా, కోట్లాది ప్రేక్షకులకు సరిగా అర్థమయ్యేలా చెప్పడం మరీ ముఖ్యం. రిజర్వేషన్లు లేని (అగ్రవర్ణాల) వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించే తాజా ప్రదర్శ నలో అన్ని పార్టీల పురుషుల (కొందరు మహిళలు కూడా) మధ్య ఆశ్చర్యపరిచేంత ఐక్యత కనిపించింది. సరిగ్గా ఎన్నికలకు ముందు ఎలాంటి నోటీసు, మిగతా పార్టీలతో చర్చ లేకుండా రాజ్యాంగ విరుద్ధం అయిన ప్పటికీ, ఇప్పుడు ఈ బ్రహ్మాస్త్రం ఎందుకు వేశారు? ఎన్నికలు సమీపిస్తున్నాయి. మేం రిజర్వేషన్లకు వ్యతి రేకం అని చెప్పుకుని ఇప్పుడు ఏ పార్టీ అయినా స్వయం గా నష్టపోవాలని కోరుకోదు. కానీ మహిళలకు వారి మొత్తం నిష్పత్తి కంటే తక్కువగా కేవలం 33 శాతం రిజర్వేషన్లు అందించడం కోసం ఒక బిల్లు పాతికేళ్లుగా ఊగిసలాడుతూనే ఉంది. పార్లమెంటు బయట దానిపై చాలా సానుకూల వైఖరి చూపిస్తూనే, సభ లోపల మాత్రం నిశ్శబ్దంగా ఏకాభిప్రాయంతో బిల్లును పక్కన పెట్టేస్తారు. దేశంలోని 50 శాతం మహిళా జనాభా కోసం 33 శాతం రిజర్వేషన్లనే ఈ బేతాళుడిని చెట్టు పైనుంచి దించి తీసుకొచ్చే సాహసం 56 అంగుళాల ఛాతీ ఉన్న ప్రధానమంత్రి కూడా చేయలేదు. ఎందుకు?

మహిళా సాధికారతపై ఎప్పుడూ జరిగే సదస్సుల్లో ప్రధాని ఎన్నో మాటలు చెబుతారు. తల్లులు, సోదరీమ ణుల సాధికారత కోసం తన ప్రభుత్వ హామీలు, ఉద్దేశాల గురించి చాలా వినిపిస్తారు. కానీ ఈసారి రిజర్వేషన్ల పరిధి పెంచే సమయం ఆసన్నమైనపుడు దుష్యంతుడులాగే ఆయన కూడా ఇచ్చిన మాట



మర్చిపోయారు. ఇది ఆశ్చర్యపోవాల్సిన విషయం కాదా?

పార్లమెంటులో ఈ పది శాతం రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చల్లో రెండు విషయాలు ప్రతి తెలివైన మహిళనూ ఆలోచించేలా చేశాయి. మొదటిది, దాదాపు పూర్తిగా యువకులకు ఉద్యోగాలు అందించడం, పురు షుల్లో అగ్రవర్ణ పేదల గౌరవానికి సంబంధించి ప్రాతి నిధ్యం కల్పించడం. ప్రభుత్వ ఉద్యోగాలు లేదా కాలే జీల్లో మొత్తం మహిళల్లో ఏడు, ఎనిమిది శాతానికి మిం చి ఎక్కువ మంది అర్హత సాధించలేకపోయారు. దీన్ని బట్టి వారికి చెప్పుకోదగ్గ ప్రయోజనం లేదని స్పష్టంగా తెలుస్తోంది. ఇక్కడ ఆశ్చర్యం ఏంటంటే.. సాహసికులైన పురుషుల కంటే ఎక్కువ సమస్యలు ఎదుర్కొని, అధికార పక్షాన్ని ఎదిరించి, ప్రమాదకరమైన ఉద్యమాల వార్తల ను ప్రజల చెంతకు చేర్చిన సీనియర్ మహిళా జర్నలి స్టులు కూడా పది శాతం రిజర్వేషన్లు పెద్ద విషయం కానట్టు టీవీ చర్చల్లో దాన్ని పక్కన పెట్టారు.

ఈ అంశంపై తమ అభిప్రాయాలను గట్టిగా చెప్పాలన్న ఆలోచన పురుష యాంకర్లకు వచ్చుండక పోవచ్చు, కానీ మహిళా యాంకర్లకు కూడా రాలేదు.

వ్యవసాయం, స్వయం ఉపాధి లాంటి వాటి కోసం ఉద్యమాలు జరిగినప్పుడు పార్లమెంటు నుంచి రోడ్డు మీద వరకూ కవరేజీలో మహిళ కనిపిం చకపోవడం చూస్తే మహిళలను నిర్లక్ష్యం చేయడం అనే అదే దేశ సంప్రదాయం మళ్లీ బహిర్గతమైనట్టుంది. ఈ మహిళలే తర్వాత వార్తల్లో ఆత్మహత్యలు లేదా పోలీసుల తూటాలకు బలైపోయిన మృతుల వితంతువులు, తల్లుల రూపంలో తెరపైకి వస్తారు. ఇక రెండో విషయం, పది శాతం రిజర్వేషన్లను దొడ్డిదారిన ఇంత హడావుడిగా తీసుకురావడం దురద ృష్టకరం. కానీ పార్లమెంటులో రిజర్వేషన్లను కవర్ చేస్తున్న మీడియా ప్రభుత్వ ప్రకట నల రేటును సర్కారు 25 శాతం పెంచిందనే వార్తను కూడా కలిపి నడిపించాయి. కానీ అదే మీడియా మహిళలు, చిన్నారుల పట్ల జరుగుతున్న దోపిడీ గురిం చి ఏమాత్రం ప్రస్తావించక పోవడానికి కారణం ఏంటి? మీటూ తర్వాత మీడియా ప్రపంచం నుంచి ఒక్కొ క్కటిగా వేధింపుల ఘటనలు బయటపడినా, వాటిని కళ్లారా చూసిన మహిళా మీడియా ప్రతినిధుల్లో కూడా అగ్రవర్ణాల రిజర్వేషన్లకు దక్కిన ప్రాధాన్యం మహిళా రిజర్వేషన్ల అంశానికి లభించలేదు.

సీనియర్ మహిళా ప్రతినిధులు చాలాసార్లు ఇదంతా చూస్తూ, వింటూ చాలా గందరగోళంలో పడిపోయారు. ఒక పార్టీ జనరల్ రిజర్వేషన్ల గురించి ఒక స్పష్టత ఇస్తే, రెండో పార్టీ ఇంకొకటి చెబుతుంది. కానీ ఈ రెండూ దశాబ్దాల నుంచి పెండింగులో ఉన్న మహిళా రిజర్వేషన్ల అంశంపై సమాజం నైతికతను ఉల్లంఘిస్తూ వచ్చాయి. తర్వాత పార్లమెంట్ లేదా మీడియాలో మహిళా రిజర్వే షన్ల అంశంపై తమ ప్రతినిధులు నోరు మెదపకుండా చేశాయి. ఇటు మీడియా వేగంగా విస్తరించడంతోపాటు దాని యజమానుల బలం, వారి ఏర్పాటుచేసిన వ్యాపా రాలు మారుతూనే ఉనాయి. కొత్త కంపెనీ యజ మాన్యం, వారి కార్పొరేట్ ఆర్థిక సంస్థ స్వయంగా మహిళా ప్రతినిధుల వేతనం, భద్రత, ప్రసూతి వసతుల లాంటి విషయాల్లో ఆర్థిక, నైతిక పరిమితులను స్పష్టంగా ఉల్లంఘించి దోషిగా నిలిచింది. తగిన చట్టా లు లేకుండా ఇలాంటి అన్యాయాలను ఎదుర్కోవడం అసంభవం. కానీ ఈ చట్టాలు చేసే సభలో మహిళల సంఖ్య పది శాతం కూడా లేకపోవడం హాస్యాస్పదం.

భోగి పండుగ వేళ.. గోదా కల్యాణ వేడుక

సిరినోము (తిరుప్పావై) పండగా.. గోదా - రంగ నాథుల పెండ్లి జరుగగా.. శ్రీ వైష్ణవ ఆలయాలలో ఆ అట్టహాసం చూడటానికి రెండు కండ్లూ చాలవు. ధను ర్మాసంలో 30 రోజులపాటు కన్నె గోదాదేవి పాడిన ప్రేమ పాశురాలు ఆమెను శ్రీ రంగనాథ స్వామి సన్ని ధికి చేర్చాయంటే సమ్మశక్యం కాదు. కానీ, 1243 సంవత్సరాల కిందట (క్రీ.శ.776) ఇది నిజంగా జరి గింది. వందలాది మంది విష్ణుభక్తులు కండ్లనిండా చూస్తుండగా గర్భగుడిలోకి వెళ్లిన ఆమె జ్యోతి స్వరూపంగా మారి స్వామి విగ్రహంలో సంలీనమైంది.

శ్రీ విష్ణుమూర్తిని ఆరాధించే భక్తులందరికీ అవి దివ్య ప్రబంధాలే కావచ్చు. కానీ, ఆ కన్నెపిల్లకు మాత్రం ప్రేమ పాశురాలు. రోజుకొక ప్రేమ పావు(శు)రాన్ని గోకులంలోని కన్నయ్య కోసం ఎగురవేస్తూ ఆ తమిళ పాటల్ని అవలీలగా, తనను తాను మైమరిచి పోయి, తమకంగా పాడుతుంటే వినేవారికి, చూసేవారికి ఇది కలియుగమా, ద్వాపరనా అనిపించి ఉంటుంది. ఒక్కో రోజు ఒక్కో పాశురం (పాట) చొప్పున పాడుతూ ఆ కారణజన్మురాలు తన తిరుప్పావై (సిరినోము) వ్రతదీక్షను పూర్తి చేసి శ్రీ రంగనాథుని పెండ్లి యాడిన విధం అద్భుతం, అనితర సాధ్యం!



ఇప్పటికి మన కండ్ల ముంద ర్నుంచి ఎన్నో మకర సంక్రాంతులు వెళ్లి ఉంటాయి. కానీ, ఈ (2019) పం డుగ గత 27 రోజులుగా ఒక అప ్రరూప వేడుకగానే అనిపిస్తున్నది. కార ణం, గోదాదేవి తమిళంలో పాడిన 30 పాశురాల పరమార్థాన్ని తెలుగు భక్తుల కోసం ప్రబోధించడానికి శ్రీ వైష్ణవ ఆధ్యాత్మిక గురువు, ఉపదేశకులు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి సమక్షంలో ధనుర్మాసోత్సవం జరు గుతుండడం. ఇన్ని రోజులుగా హైదరాబాద్‌లోని నంద గిరి హిల్స్ నిజంగానే ఆనాటి నంద గోకులాన్ని ఎందరికో గుర్తుకు తెస్తు న్నది. ఆయన ఇక్కడ ప్రతి రోజూ అందిస్తున్న ప్రవచనాల సుధలు ఆహూతులకు అమృతాక్షర భాండాలే. స్వామి వారి ఆధ్యాత్మిక ప్రసంగం సాగినంతసేపు ఆహూతులైన భక్తుల్లోని శ్రద్ధా సక్తులు, వినయ విధేయతలు కొత్త సందర్శకులను విస్మయ పరుస్తాయి.

గోదా తల్లి పాశురాలు ఒక్కమాటలో చెప్పాలంటే శ్రీకృష్ణుడికి ఆమె సంధించిన ప్రేమ పారవశ్యపు పాశు పతాస్త్రాలే. నాలుగు వేదాలు, 108 ఉపనిషత్తులు, షట్ దర్శనాలు, మహాభాగవత గాథలు, పురాణాలు మొత్తంగా జగాలనేలే ఆ పరమాత్మ శ్రీమహావిష్ణువు విరాట్ విశ్వ రూపాన్ని వాటిలో దర్శిస్తాం. మార్గళి త్తింగళ్ మది నిరైంద నన్నాళాల్... (1)తో మొదలై ఎంగుమ్ తిరువ రుళ్ పెత్తు ఇన్పురువర్ ఎంబావాయ్ (30)తో పూర్త య్యే మూడు పదుల మేలుకొలుపులను మన కండ్ల ముందు సాక్షాత్కరింపజేస్తున్న చిన జీయర్ స్వామి ప్రసంగాలను ప్రత్యక్షంగా విన్న వాళ్లంతా ఎంతో అదృ ష్టవంతులు. ఇన్ని రోజులూ కనీసం టీవీల ముందు కూర్చుని లైవ్‌లో చూస్తున్న వారూ ఆ సారాన్ని అందు కున్న వాళ్లయ్యారు. సిరితల్లి గోదగా దిగివచ్చి శ్రీహరి రంగనాథునిలో లీనం కావడానికి మరో 3 రోజులే ఉంది. కనుక, ఈ ముగింపు అవకాశం మరెవరికి లభించినా అంతకు మించిన సంతోషం వారికి మరొకటి ఉండదేమో.

ఆళ్వారుల వారి నాలాయిర ప్రబంధంలో మొత్తం 4,000 పాశురాలు ఉంటే, ప్రత్యేకించి గోదాదేవి పాడిన ముప్పది పాటలకు యావత్ విష్ణుభక్తుల లోకమే దాసోహమైంది. దీనినిబట్టి, ఆ పాటల దివ్యత్వం, గొప్పతనం మనకు బోధపడుతాయి.

దిన ఫలాలు

సోమవారం -14-1-2019

మేషం: ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. ఋణాలు తీరి ఊరట చెందుతారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరు స్తాయి. అనారోగ్య సమస్యల నుంచి బయటపడతారు.

వృషభం: చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగ మిస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. బంధువుల నుంచి కీలక సమాచారం అందుతుంది.

మిథునం: విద్యార్థులు అనుకూల ఫలితాలు సాధిస్తారు. సం ఘ సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. దూర ప్రాంతాల నుంచి శుభవార్తలు అందుకొంటారు.

కర్కాటకం : కొత్త విషయాలను గ్రహిస్తారు. సంఘంలో పరపతి పెరుగుతుంది. సన్నిహితుల నుంచి ధన, వస్తులా భాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు.

సింహం: నూతన వ్యక్తులు పరిచయమై సాయం అంది స్తారు. దీర్ఘకాల సమస్యల నుంచి బయటపడతారు. ఉద్యో గులు కొత్త హోదాలు పొందుతారు.

కన్య: దూరపు బంధువులతో కలిసి ఉత్సాహంగా గడుపు తారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. భూ, గృహ యోగాలు పొందుతారు. వస్తులాభాలు పొందుతారు.

తుల: ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ఆకస్మిక ప్రయా ణాలు లాభిస్తాయి. ఇంటాబయటా అనుకూలంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

వృశ్చికం: ప్రయాణాలలో నూతన మిత్రులతో పరిచయాలు. బంధువులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. గృహనిర్మాణ ఆలోచనలు నెమ్మదిగా సాగుతాయి.

ధనుస్సు: ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితులతో ఉల్లాసంగా గడు పుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

మకరం: చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. ఆప్తులతో ఆనందంగా గడుపుతారు. సంఘంలో పలుకుబడి పెరుగు తుంది. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

కుంభం: పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. ఆర్థికపరిస్థితి కొంత అనుకూలంగా ఉంటుంది. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగాలో స్వల్ప మార్పులు.

మీనం: ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. అనారోగ్య సమస్యల నుంచి బయటపడతారు. కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం ఉంటుంది.

చిన్నసాయం.. పెద్ద సమస్యకు పరిష్కారం





ఆ విద్యార్థులు పాఠశాలకు చేరుకోవడానికి నానా కష్టాలు పడేవాళ్లు. రోడ్డు మార్గం లేని ఆ గ్రామస్తులు నదిలో సాహసం చేయాల్సి వచ్చేది. ఇదం తా చూసిన జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుంది. ఇంతకీ ఆమె ఏం చేసిందంటే.. పోతే మళ్లీ తిరిగి వస్తామో రామో తెలియదు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాలి. ఛత్తీస్‌గఢ్‌లోని బాలోద్ జిల్లా అరాజ్‌పురి గ్రామం. ఆ ఊరు నుంచి వేరే ఊరికి వెళ్లాలంటే నది దాటాలి. అది విద్యార్థులైనా, వృద్ధు లైనా. రోడ్డు మార్గమే ఉండదు. పడవ ప్రయాణమే దిక్కు. విద్యార్థులు పక్క ఊర్లో ఉన్న పాఠశాలకు వెళ్లేందుకు గ్రామస్తులు ఖాళీ నూనె డబ్బాలు, కట్టెలతో పడవను తయారు చేసుకున్నారు. దాని ద్వారనే నది దాటి గమ్యం చేరేవారు. ఒక రోజు ఆ జిల్లా కలెక్టర్ కిరణ్ కౌషల్ గ్రామంలో పర్యటించారు. ఈ సమస్యను చూసిన ఆమె చలించిపోయారు. స్కూల్‌కి వెళ్లిన విద్యార్థులు తిరిగి వచ్చే సరికి నది ఒడ్డున బహుమతిని పెట్టారు. దాన్ని చూసిన చిన్నారుల కళ్లలో ఆనందం వెల్లివిరిసింది. కలెక్టర్ చేసిన చిన్న సాయం వల్ల పెద్ద సమస్యకు పరిష్కారం లభించింది. విద్యార్థుల కోసం, గ్రామస్థుల కోసం మోటార్ బోటును, లైఫ్ జాకెట్లను ఏర్పాటు చేయించారు. హోంగార్డ్‌లను నియమిం చారు. దీంతో పాటు గ్రామస్తుల కోరిక మేరకు మరిన్ని ఫైబర్ బోట్లను కూడా పదిహేను రోజుల్లో ఏర్పాటు చేయనున్నారు కలెక్టర్ కౌషల్.

చరిత్రలో ఈరోజు -14



ఇస్లామీయ కేలండర్ ప్రకారం మహమ్మద్ ప్రవక్త జననం.
1742 : ఇంగ్లీషు ఖగోళ శాస్త్రవేత్త ఎడ్మండ్ హేలీ మరణం.(జ.1656)
1857 : హిందూ పత్రికల వ్యవస్థాపకుల్లో ఒకడైన న్యాపతి సుబ్బారావు జననం.
1875 : ఉత్తమ సేవాదృక్పదం కలిగిన వైద్య నిపుణుడు, నోబెల్ బహుమతి గ్రహీత ఆల్బర్ట్ స్విట్జర్ జననం.
1896 : భారత దేశపు తొలి రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సి.డి.దేశ్‌ముఖ్ జననం. (మ.1982)
1926 : సుప్రసిద్ధ నవలా రచయిత్రి మహా శ్వేతాదేవి జననం.(మ.2016)(చిత్రంలో)
1937 : తెలుగు సినిమా కథా నాయకుడు శోభన్ బాబు జననం.
1951 : తెలుగు సినీ రచయిత , దర్శకుడు, హాస్య బ్రహ్మ జంధ్యాల జననం.(మ.2001) .
1969 : మద్రాసు రాష్ట్రం పేరును తమిళనాడు గా మార్చారు.
1987 : దూరదర్శన్ తెలుగు ప్రసారాలు పూర్తిస్థాయిలో హైదరాబాద్ నుంచే ప్రారంభమయ్యాయి.
రావు గోపాలరావు (జనవరి 14, 1937 – ఆగష్టు 13, 1994) తెలుగు సినిమా నటుడు మరియు రాజ్యసభ సభ్యుడు (1986–1992).
1937 : ప్రఖ్యాత తెలుగు సినీ నటుడు రావు గోపా లరావు జననం. ఆయన నట జీవితం ముత్యాల ముగ్గు చిత్రంలోని కొంపలు కూల్చే కంట్రాక్టర్ వేషంతో గొప్ప మలుపు తిరిగింది. అప్పట్లో ఆ చిత్రంలో ఆయన డైలాగులు మారుమోగి పో యాయి. ఆడియో క్యాసెట్స్, రికార్డుల అమ్మకాలలో రికార్డులు సృష్టించాయి. తరువాత తెలుగు సినిమా విలనీలోనే కొత్తదనానికి రావుగోపాలరావు కొత్త రూపునిచ్చారు. వీటిలో ఆయన డైలాగ్ మాడ్యులేషన్ వలనే అనేది ప్రత్యేకంగా చెప్పవలసినది. వేటగాడు చిత్రంలో యాస పాత్రతో కూడిన పెద్ద పెద్ద డైలాగ్స్ తో రావుగోపాల రావు జనం హృదయాలల్ను మరో సారి కొల్లగొట్టుకు న్నారు. గోపాలరావుగారి అమ్మాయి చిత్రంలో వయసు మళ్ళినా వయసులో వున్నట్లు కనిపించే పాత్రలో, అలాగే మావూళ్ళో మహాశివుడు, స్టేషన్ మాస్టర్, వింత దొంగలు, రావుగోపాలరావు, మనవూరి పాండ వులు, ఈనాడు లాంటి చిత్రాలలో ఆయన నట విశ్వ రూపం కనిపిస్తుంది. రంగస్థల నటుడుగా భమిడిపాటి రాధాకృష్ణ రచించిన 'కీర్తిశే షులు' నాటకంలోని పాత్రతో ప్రాముఖ్యత సంతరిం చుకున్న రావు గోపాల రావు కాకినాడలో కొంతకాలం అసోసియేటెడ్ అమె చ్యూర్ డ్రామా కంపెనీ నెలకొల్పి పలు నాటకాలు ప్రదర్శించారు.

మహాభారతం

ద్రోణాచార్యుడు అస్తమించిన తర్వాత అశ్వత్థామ తన శక్తియుక్తులన్నీ వినియోగించి శత్రువులను ఎదు ర్కొన్నాడు. అరివీరుల అంతు చూశాడు. అంతలో సూర్యాస్తమయం అయింది. ఇరు పక్షాలు సమరాన్ని చాలించాయి. సుయోధనుడు కురు ప్రముఖుల్ని సమావేశపరిచి 'ప్రస్తుత కర్తవ్యం' ఏమిటని ప్రశ్నిం చాడు. 'ఏం చేద్దాం' అంటూ ముందు అశ్వత్థామను అడిగాడతను. ఆలోచనలో పడ్డాడు అశ్వత్థామ. కళ్ళు మూసుకున్నాడు. అతనలా ఆలోచిస్తోంటే అంతా అశ్వత్థామనే చూడసాగారు. కాస్సేపటికి కళ్ళు తెరిచి ఇలా అన్నాడతను."మహారథికులు అనేకులు మృతి చెందారు. వారి గురించి ఇప్పుడు ఆలోచించడం అనవసరం. మిగిలిన వారు తక్కువ వారయితే కాదు. అనన్య సామాన్య పరాక్రమవంతులు. దైవం అను కూలిస్తే యుద్ధంలో మనదే గెలుపు. శౌర్యఖని కర్ణునికి సైన్యాధిపత్య పట్టాభిషేకమే ప్రస్తుత కర్తవ్యం. దివ్యా స్త్రవేత్త కర్ణుడు తలచుకుంటే విజయం మనకు అల వోకగా చేకూరుతుంది"ఆ మాటలకి దుర్యోధనుడు ఎంతగానో ఆనందించాడు. సమీపంలో కూర్చున్న కర్ణుని దగ్గరగా నడిచి వచ్చాడు."కర్ణా! నా మీద నీకున్న ప్రేమ, నీ శౌర్య పరాక్రమాలు అందరికీ తెలిసిన విషయాలే! భీష్మ ద్రోణుల తర్వాత కౌరవ సైన్యాన్ని రక్షించగలవాడివి నువ్వొక్కడివే! అందులో అనుమానం లేదు. పాండవులను అవలీలగా ఓడించగల ధైర్యశాలివి కూడా నువ్వే! అశ్వత్థామ చెప్పింది విన్నావుగా! కాదనక సర్వ సైన్యాధిపత్యానికి అంగీకరించు! భీష్మ ద్రోణులు లేనంత మాత్రాన మనకి శౌర్య ప్రతాపాల్లో కొరత లేదన్నది పాండవులకు తెలియాలి. తెలియపర్చు! మన సేనలను అడుగడుగునా ప్రోత్సహించి నాకు విజ యాన్ని ప్రసాదించు" కర్ణుని చేతులందుకున్నాడు దుర్యో ధనుడు. పట్టలేని సంతోషంతో ఇలా అన్నాడు కర్ణు డు."ఈ కర్ణుడు ఇచ్చిన మాట తప్పడు మహారాజా! ఇక నా బాహుబల ప్రాభవం, ధైర్యశక్తి, శస్త్రాస్త్ర సంపత్తి



కర్ణుని సైన్యాధిపత్య పట్టాభిషేకం

మీరే చూడండి! పాండు కుమారుల సంగ్రామోత్సాహాన్ని నిశ్శేషంగా రూపు మాపి వేస్తాను"కర్ణుడన్న మాటలకు ఉప్పొంగిపోయాడు దుర్యోధనుడు. వెంటనే బంగారు కలశాలతో పుణ్య జలాలు తెప్పించి, మహనీయ పీఠం పై కర్ణుని కూర్చోబెట్టి పునీత గంధాక్షితలతో, సురభిళ పుష్పరాసులతో పుణ్య మంత్రోచ్చారణతో సర్వ సైన్యా ధిపత్య పట్టాభిషేకాన్ని నిర్వర్తించాడు. కర్ణుణ్ణి సర్వ సైన్యాధ్యక్షునిగా ప్రకటించాడు.

అంతే! మంగళ తూర్య నినాదాలు, వందిమాగధుల ప్రశంసలు యుద్ధరంగం నలు వైపులా ప్రతిధ్వనించా యి."మహారాజా! బంధు మిత్రులతో పాటు ఆ అర్జునుని నిర్మూలించి ఈ విశాల సామ్రాజ్యాన్ని మీకు నేను త్వరలోనే అర్పిస్తాను. భుజ బల పరాక్రమాలతో సాటి లేని మేటి...నన్ను ఎదిరించడం ఇక పాండవుల తరం కాదు. విజయాన్ని సాధించే వరకు నేను నిద్రిం చనిక" అన్నాడు కర్ణుడు."చాలు కర్ణా చాలు! వినసొం పుగా ఉన్నాయి నీ మాటలు" అన్నాడు దుర్యోధనుడు. కర్ణుణ్ణి గుచ్చి కౌగిలించుకున్నాడు.సూర్యోదయం అ యింది. ఉభయపక్షాలు సమర సన్నాహాలు ఆరంభిం చాయి. కర్ణుడు మధ్యందిన మార్తాండ మూర్తిలా కౌరవ వాహిని ముందు నిలిచి నడిచాడు. అతని చేతిలోని విల్లు బంగారు పూతతో ఉండి మెరవసాగింది. అక్షౌ హిణుల అధీశ్వరులను వెంటనే సైన్యాలతో పురోగమిం చాల్సిందిగా ఆదే శించి కురుక్షేత్రం వైపు గబగబా పరుగిడుతున్నట్టుగా నడిచాడు కర్ణుడు. ఎప్పుడయితే కర్ణుడు అలా నడుస్తూ ముందుకు ఉరుకుతున్నాడో అప్పుడు భీష్మ ద్రోణులు తమకు లేరన్న భయాన్ని, బాధని మరిచిపోయింది కౌరవసేన.

వృద్ధులను ఆదుకునేందుకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: వృద్ధాప్యంలో ఉన్న ప్రతీ ఒక్కరిని ఇంటికి పెద్దకొడుకు వలే ఆదుకోవాలనే ఉద్దేశంతోనే వృద్ధాప్య, వితంతు, వికలాంగ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రెండువేల రూపాయలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే దక్కుతుందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక రావుగోపాలరావు కళాక్షేత్రంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సంవత్సరానికి 15వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలకు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన జరిగి అప్పులలో ఉన్నప్పటికి ఎన్నికల ముందు ఇచ్చిన రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ వైద్యాలయంలో చికిత్స పొందుతున్న ఆరువేల మంది ఎయిడ్స్ రోగులకు పింఛన్లను అందించడం జరుగుతుందన్నారు. కిడ్నీ బాధితులను ఆదుకునేందుకు 2,500 నుంచి 3,500 రూపాయల పింఛన్ సౌకర్యాన్ని కల్పించారన్నారు. నియోజకవర్గంలో 40వేల 140మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. విశాఖజిల్లాలో ఎక్కువ పింఛన్లను అందిస్తున్న ఘనత అనకాపల్లి నియోజకవర్గానికే దక్కుతుందన్నారు. నియోజకవర్గానికి మరో 18వందలు కొత్త పింఛన్లు మంజూరయ్యాయని అన్నారు. ఫిబ్రవరి ఐదవ తేదీలోగా ఎన్టీఆర్ వైద్యాలయంలో జిల్లా అధికారుల సహాయంతో మరో సదరం క్యాంపును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక్క అనకాపల్లి నియోజకవర్గంలోనే సంవత్సరానికి వందకోట్ల ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందిస్తున్నారన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో 22వేల 500 ఎన్టీఆర్ గృహాలను నిర్మించడం జరిగిందన్నారు. శంకరంలో 13ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను పదివేల రూపాయలకే లబ్ధిదారులకు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలత వ్యక్తం చేశారని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. టీడీపీ నాయకులు కొణతాల వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు, పలకా సత్యనారాయణ, మళ్ల సురేంద్ర, డాక్టర్ సత్యవతి, బొలిశెట్టి శ్రీనివాసరావు, బీఎస్ఎంకే జోగినాయుడు, కొణతాల రత్నకుమారి, మళ్ల సత్యనారాయణ, గొర్లి శేఖర్, ఎం.గోపాలరావు, బోడి వెంకటరావు, సబ్బవరపు గణేష్, యల్లంకి గణేష్, కోట్ని రామకృష్ణ, కాయల మురళీ, దాడి జగన్, తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పీలా, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

చెరకు రైతుల సమస్యలు పరిష్కరించాలి



మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండలంలో చెరకు పండించే రైతులు గిట్టుబాటు ధరలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొండా రాంబాబు మాడుగుల శాసన సభ్యులు బూడి ముత్యాలనాయుడుకు, లీడర్ పత్రికా సంపాదకులు వి.వి.రమణమూర్తికి రైతులు పడుతున్న సమస్యలు వివరించారు. ఆదివారం ఉదయం వీరవల్లి అగ్రహారం గ్రామంలో దొండా రాంబాబు పొలంలో రైతు సమస్యల గురించి మాట్లాడారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ద్వారా రైతులకు టన్నుకు 200 రూపాయల చొప్పున పాత బకాయిలున్నాయని, అలాగే ఇంకా 300రూపాయలు రైతులకు ఇస్తామని హామీ ఇచ్చి అది ఇంతవరకు చెల్లించలేదని రాంబాబు తెలిపారు. రైటర్స్ అకాడమీ ద్వారా చెరకు పంటలను పరిశీలించి రైతులకు చెరకు పంటకు గిట్టుబాటు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ముగిసిన టి-15 క్రికెట్ టోర్నమెంట్

నర్సీపట్నం రూరల్, న్యూస్‌లీడర్: నెల రోజులకు పైగా జరిగిన అయ్యన్న టి-15 క్రికెట్ టోర్నమెంట్ ముగిశాయి. మ్యాచ్‌ల్లో నర్సీపట్నం లయన్స్, మాకవరపాలెం చీటాస్ జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఫైనల్‌లో నర్సీపట్నం లయన్స్ జట్టు ఘన విజయం సాధించింది. దీనిలో భాగంగా నర్సీపట్నం జట్టుకు లక్ష రూపాయల బహుమతిని, రెండవ బహుమతి మాకవరపాలెం టీమ్‌కు రూ.50వేలు, మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌కు యమహా బైక్‌ను మంత్రి అయ్యన్నపాత్రుడు, ఎంపి రామ్మోహన్‌నాయుడు, డైరెక్టర్ పర శురాం, బిగ్‌బాస్ విన్నర్ కౌశల్, ఎమ్మెల్యే గణబాబు, బండారు అప్పలనా యుడు, యువసేన అధ్యక్షులు చింతకాయలవిజయ్, రాజేష్ అందజేశారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

మాకవరపాలెం, న్యూస్‌లీడర్: తూటిపాలలో పాడి రైతులకు హెరిటేజ్ డెయిరీ ఆధ్వర్యంలో సంక్రాంతి బోనస్ పంపిణీ చేశారు. వైస్ ఎంపిపి వబ్బల వెంకటరమణ చేతుల మీదుగా 65 మందికి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షుడు పైల శ్రీను, మేనేజర్ నాయుడు, సూపర్‌వైజర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో.. స్థానిక మండల కేంద్రం మార్టూరు గ్రామంలో ఆదివారం హెరిటేజ్ పాడి రైతులకు 42. మందికి. 1.50 లక్షల సంక్రాంత్రి బోనస్ పాడి రైతులుకు హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేష అందించారు. ఎటువంటి ప్రీమియం చెల్లించ కుండా పాడిరైతులు ప్రమాదం లో మృతిచెందితే రూ. 2 లక్షలు, అంగవైకల్యం పొందిన వారికి రూ. 2 లక్షలు, సహజ మరణా నికి రూ. 25 వేలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చంటి, రాజు, భరత్ కుమార్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు

నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ

నాతవరం, న్యూస్‌లీడర్: సంక్రాంతి, తీర్థాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ హెచ్చరించారు ఈ సందర్భంగా ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తీర్థాల్లో కోడిపందాలు నిర్వహించరాదని, అశ్లీల నృత్యాలు ప్రదర్శించినా, చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామంలో జరిగే ప్రోగ్రామ్‌లకు తప్పనిసరిగా నిర్వాహకులు స్టేజి పర్మిషన్ తీసుకోవాలని, అసభ్య కార్యక్రమాలు లేకుండా పండుగ చేసుకోవచ్చని సూచించారు. గ్రామాల్లో జాతరల సందర్భంగా కోడిపందాలపై నిఘా ఉంచామన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. మైనర్ బాలురు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

గుత్తేదారు నిర్లక్ష్యం.. వ్యాపారాలకు నష్టం

లబోదిబోమంటున్న వ్యాపారులు

కే.డి.పేట, న్యూస్‌లీడర్: గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా పండుగ సీజన్‌లో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంఘటన ఇది. వివరాలిలా వున్నా యి. రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ మేజరు పంచాయితీలో కిలోమీటరు మేర ప్రధాన రహదారిని సిమ్మెంటు రోడ్డుగా నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను మంజూరుచేసింది. నర్సీపట్నం నియోజకవర్గంలో గల అన్ని మేజరు పంచాయితీల్లో ఇప్పటికే సిమ్మెంటు రోడ్డు నిర్మాణాలు పూర్తికావచ్చాయి. అయితే గొలుగొండ మండలం కే.డి.పేట మేజరు పంచా యితీలో మాత్రం ఆలస్యంగా పనులు ప్రారంభించిన గుత్తేదారు రోడ్డంతా పొక్లెయిన్‌తో త్రవ్వకాలు జరిపి వదిలేసారు. దీంతో రోడ్డంతా గతుకులమ యంగా మారి దుమ్ము, ధూళితో నిండిపోయింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతూ తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. వ్యాపారస్తులు అమ్మకాలను జరుపుకునేందుకు అష్టకష్టాలు పడుతూవుండగా, చిరు వ్యాపారస్తులు సంక్రాంతి పండుగ సీజన్‌లో ఇటువంటి కష్టం వచ్చి పడిందని లబోదిబోమంటున్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగులలో భారత నిర్మాణ సేన ఆధ్వర్యంలో శ్రీమోదకొండమ్మవారి సతకంపట్టు వద్ద 14వ తేదీ సోమవారం భోగి పండగ నుంచి 16వ తేదీ బుధవారం కనుమ పండగ వరకు పలు రకాలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని భారత నిర్మాణ సేన సంఘ సభ్యులు తెలిపారు. మండల స్థాయి కబడ్డీ పోటీలు, సేంద్రీయ వ్యవసాయం చేసే ఉత్తమ రైతులకు సన్మానం, ముగ్గుల పోటీలు, పిల్లలకు సాంప్రదాయ దుస్తుల ప్రదర్శన, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని వారు చెప్పారు.

సంక్రాంతి సంబరాలు

ఉత్సాహంగా జరుపుకోవాలి

ట్రాఫిక్ ఎస్ఐ స్వామినాయుడు

మునగపాక, న్యూస్‌లీడర్: ఈ సంక్రాంతి సంబరాలను అందరూ ఉత్సాహంగా, సంతోషంగా జరుపుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ అల్లు స్వామినాయుడు కోరారు. మండలంలోని ఉమ్మలాడ గ్రామంలో మొల్లేటి శంకర్ మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలను ఆదివారం స్వామినాయుడు ప్రారంభించారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహకులు క్రికెట్, చెడుగులు పోటీలు, మహిళలకు ముగ్గులు పోటీలు తదితర పోటీలను నిర్వహిస్తున్నారు. రెండురోజుల పాటు ఇక్కడ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల చందు, గ్రామస్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న స్వామినాయుడు

అధికారుల అక్రమ ఆస్తులు అటాచ్‌మెంట్

డీఎస్పీ ఎలియాసాగర్



మాట్లాడుతున్న డీఎస్పీ ఎలియాసాగర్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: చింతపల్లి సబ్ ట్రెజరీలో 2012-2013, 2013 -2014 సంవత్సరాలలో తొమ్మిది కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగంపై జరిపిన దర్యాప్తులో అక్రమ ఆస్తులు సంపాదించిన ఐదుగురు ఉద్యోగుల ఆస్తులను అటాచ్ చేయాలని జిల్లా జడ్జి ఇచ్చిన తీర్పు మేరకు నోటీసులు కాడ పెద అప్పలరాజు, సాగిన సింహాచలం, పల్లా సంజీవరావు, ముళ్లపూడి రాజరత్నం, పల్లి అప్పల నర్సింహాంలకు జారీచేయడం జరిగిందని క్రైమ్ డీఎస్పీ ఎలియాసాగర్ తెలిపారు. ఆదివారం ఉదయం తన కార్యాలయంలో ఏర్పాటయిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సబ్ ట్రెజరీలో ఉద్యోగుల బిల్లులు మంజూరులో జరిగిన అవినీతిలో ఈ కేసును దర్యాప్తు చేయడం జరిగిందని, ఈ దర్యాప్తులో పై ఐదుగురు బినామీ పేర్లతో కోటి 79లక్షల విలువైన ఆస్తులు, 63లక్షల నగదును అక్రమ ఆస్తులుగా గుర్తించడం జరిగిందన్నారు. కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు మేరకు ఈ ఐదుగురు బినామీ పేర్లతో కొనుగోలు చేసిన ఆస్తులు క్రయవిక్రయాలు జరపరాదని నోటీసులను జారీ చేయడం జరిగిందని క్రైమ్ డీఎస్పీ ఎలియాసాగర్ తెలిపారు.

పండుగ దొంగలొచ్చారు... తస్మత్ జాగ్రత్త

- ❖ అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ❖ ఇళ్లు అద్దెకు ఇచ్చేటప్పుడు ఐడి ప్రూఫ్ తప్పనిసరి
- ❖ నిబంధనలు పాటించని వారిపై చర్యలు
- ❖ కొత్తకోట సీఐ లక్ష్మణరావు



రావికమతం, న్యూస్‌లీడర్: సంక్రాంతి పండుగ వస్తుండటంతో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళుతుంటారని, అలాంటి సమయంలో పోలీసులకు కనీస సమాచారం ఇవ్వాలని కొత్తకోట సిఐ లక్ష్మణరావు కోరారు. అలాగే అనుమానితులు, కొత్తవారికి ఇళ్లను అద్దెకు ఇచ్చేటప్పుడు జాగ్రత్తలు వ్యవహరించాలన్నారు. చోరీలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంలో భాగంగా ప్రజలు, వ్యాపారుల సైతం అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానితులు, దొంగలను కొన్ని అంచనాలతో గుర్తు పట్టడం సులువన్నారు.

గుర్తించడం ఇలా... బ్యాంకులు, నగల దుకాణాలకు దగ్గరగా కొత్తగా చైనా వస్తువులు, గిల్టు నగలు, వస్త్రాలను విక్రయిస్తామని వచ్చే వారిపై ఓ కన్నేసి ఉంచాలని, ఎందుకంటే వీళ్లు రెండు వారాలు మాత్రమే ఉంటామని చెప్పి నెల అద్దెను ముందుగా చెల్లించి చోరీలకు పాల్పడే అవకాశం ఉంది.

వీరు పగలంతా అద్దెకు తీసుకున్న ఇళ్లను, దుకాణాలకు మూసి ఉంచుతారు. తాము వ్యాపారాలు చేసుకోవడానికి బయట వెళుతున్నట్లు చెప్పి..రాత్రులు చోరీలకు పాల్పడతారు. పగటి పూట తాళం వేసిన ఇళ్లను గుర్తించి రాత్రులు 11 నుంచి తెల్లవారుజాము 4 గంటల మధ్యలో చోరీలకు పాల్పడతారు. చోరీ చేయదలచిన ఇంటిని లక్ష్యంగా చేసుకుని గోడలకు, భూమికి సమాంతరంగా డ్రిల్లింగ్ చేసి, కన్నం వేసి చోరీ చేస్తారు.

అప్రమత్తం ఇలా... బయట ప్రాంతాలకు వెళ్లేటప్పుడు, ఊర్లకు వెళ్లేటప్పుడు ప్రజలు పోలీసులకు ముందుగా సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇస్తే పోలీసులు ఇళ్ల వద్ద పూర్తిస్థాయి నిఘా ఉంచుతారు. సమాచారం ఇచ్చిన వారి ఇళ్లలో లాక్ట్‌హౌస్ మేనేజ్‌మెంట్ సిస్టం(ఎల్‌హెచ్‌ఎంఎస్) ద్వారా కెమెరాల ద్వారా ఉచిత నిఘా ఏర్పాటు చేస్తారు. దీని వల్ల దొంగతనాలు ముందస్తుగా నివారించవచ్చు. ఇంటి అద్దె కోసం వచ్చిన వ్యక్తి నుంచి భవన యాజమానులు తప్పనిసరిగా గుర్తింపు కార్డు(ఐడి)ను తీసు కోవాలి. డ్రైవింగ్ లైసెన్సు, ఓటరు కార్డు, ఆధార్ కార్డు జెరాక్స్ తీసి ఉంచుకోవాలి. కొత్త వ్యక్తులు కాలనీల్లో అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. నివాస ప్రాంతాల్లో కొత్త వారు సంచరిస్తున్నా తమకేమీ సంబంధం లేనట్లు వ్యవహరించకూడదు. బాధ్యత గల పౌరుడిగా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు తెలియజేయాలి. ప్రజలు పెళ్లిళ్లు, పేరంటాలు, ఆలయ దర్శనాల కోసం ఊర్లకు వెళ్లేటప్పుడు బంగారం, నగదు బ్యాంకు లాకర్లలో పెట్టుకోవడం ఉత్తమం. దీంతో పాటు ప్రయాణాల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిఐ లక్ష్మణరావు సూచించారు.

జనసేన నాయకుల ఆత్మీయ కలయిక

అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: అచ్యుతాపురం మండలం ఆదివారం చీమాలపల్లి గ్రామంలో జనసైనికుల ఆత్మీయ సమావేశంలో జరిగింది. ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సుందరపు విజయకుమార్ పిలుపు మేరకు జనసేన పార్టీ క్యాలండర్‌ను సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం జనసేన పార్టీ సిద్ధాంతాలు వివరించి ప్రజల్లో మార్పులు తీసుకురావడానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పైలా



రామునాయుడు, నగిరెడ్డి వారిరాజు, కర్రి. ఆదినాయుడు, ఆదాడ. లక్ష్మణ్, మజ్జి.బాబ్జి, గుర్రాల.బాబ్జి, సియాద్రి, రవి, పెయ్యల.శ్రీను పాల్గొన్నారు.

14 నుంచి మకరజ్యోతి దర్శనం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని గవరపాలెం శ్రీగౌరీ పంచాయతన దేవాలయంలో శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో 14వ తేదీ సోమవారం నుంచి 16వ తేదీ వరకు మకరజ్యోతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు శ్రీగౌరీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కర్రి సన్యాసినాయుడు, బొడ్డేడ రామ సత్యనారాయణ, శ్రీఅయ్యప్పస్వామి ఆలయ కన్వీనర్ మళ్ల సూర్య ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీ సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు శ్రీఅయ్యప్పస్వామి అభరణాల ఊరేగింపు, పడిపూజ (జ్యోతి ప్రజ్వలన) నిర్వహించబడునని, భక్తులు ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

16న బొజ్జన్నకొండ వద్ద బౌద్ధమేళా

అనకాపల్లి, న్యూస్‌లీడర్: మండలంలోని శంకరం గ్రామం వద్ద గల ప్రముఖ బౌద్ధక్షేత్రమైన బొజ్జన కొండవద్ద ఈ నెల 16వ తేదీ కనుమ పండగ రోజులు బౌద్ధ మేళా నిర్వహిస్తున్నట్లు విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య అధ్యక్షులు గొంది నవీన్, కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్, బల్లా నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. వెనరబుల్ భంతే అనాలయో బౌద్ధ మేళాకు ముఖ్య అతిథిగా విచ్చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

యాదవ సంఘ జిల్లా ప్రచార కార్యదర్శిగా రాజబాబు




ఉత్తర్వులు అందుకుంటున్న రాజబాబు

రాంబిలి, న్యూస్‌లీడర్: విశాఖజిల్లా యాదవ్ సంక్షేమ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా పల్లా రాజబాబు యాదవ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షుడు భర్నికాన రామారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జల్లా నాయకులు గువ్వల చంద్రశేఖర్, ఉప్పిలి అప్పలకొండ, బొట్టా చిన్నియాదవ్, వియ్యపు భూలోకనాయుడు, కరక సోమునాయుడు, ఒమ్మి రాము తదితరులు పాల్గొనన్నారు.


వృద్ధుల అవసరాలకు గుర్తించే పింఛన్ పెంచారు

మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి



ఎలమంచిలి, న్యూస్‌లీడర్: సమాజంలో ఎవరికి ఏమి అవసరమా గుర్తిస్తూ వృద్ధులకు ఇచ్చిన వెయ్యి రూపాయలు నెలకు సరిపోదని ఉద్దేశంతో ఉద్దేశంతో దాన్ని రెండు వేల రూపాయలు చేయడంతో పండుటాకుల మోహాల్లో చిరునవ్వుల చిగురించాయని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. ఆదివారం ఎలమంచిలి పట్టణంలో గల దేశంపార్టీ కార్యాలయంలో పెన్షనర్ల మధ్యన రమాకుమారి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భరంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన మున్సిపాలిటీ పరిధిలో గల 5500 మంది పింఛన్‌దార్లకు పార్టీ కార్యాలయం వద్ద ఆ రోజు జరుగుతున్న టీడీపీ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆడారి ఆనందకుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని వారందరికీ భోజన ఏర్పాట్లు చేసి పెరిగిన పెన్షన్ పత్రాలను నిందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి పిట్ట శ్రీను, టీడీపీ నాయకులు ఆడారి శ్రీధర్, ఆడారి వెంకట్, మళ్ల కొండబాబు, జగన్, కౌన్సిలర్లు బి.చంద్రరావు, వై.గోపీ, పడాల సూరిబాబు, నందూరి శ్రీను, సాయిబాబా మాస్టారు, బాలు మాస్టారు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

34వ రోజుకు చేరిన రైతుల దీక్షలు



దీక్షలో పాల్గొన్న సీతారాం

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని టి.వెంకుపాలెంలోని సర్వే నంబరు 67, 68లో భూమిసాగులో రైతులకు పరిహారం చెల్లించాకే భూమిని సమీకరించాలని జనసేనపార్టీ కొణతాల సీతారాం డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే దీక్షలు ఆదివారం నాటికి 34వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో కుండలలోవరాజు, ఉరుకుటి అప్పారావు, బోరా రాజు, ఉరుకుటి బాబూరావు, జనసేనపార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముగ్గులు పోటీల విజేతలకు బహుమతులు



ఎన్ఏడి న్యూస్‌లీడర్: సంక్రాంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయం వద్ద విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు ఉత్తర నియోజకవర్గం నూతన సంవత్సరం కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీదేవి కేబుల్ టీవీ అధినేత ఈసుకపల్లి రామకృష్ణ రాజు హాజరయ్యారు. ఈ మేరకు గెలుపొందిన విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతుల ప్రధాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాల మధ్య ప్రతి తెలుగువాడు సగౌరవంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగని అయన పేర్కొన్నారు. ప్రతి ఏడాది నగరంలో నుంచి వచ్చిన వారు నగరంలో ఈ పండగ సందర్భంగా ఏ దూర ప్రాంతాల్లో ఉన్న తమ గమ్యస్థానాలకు వెళ్లి ఈ పండుగను ఎంతో సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటారని ఆయన గుర్తుచేశారు. ఈ నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆయు ఆరోగ్యాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వైసీపీ సమన్వయకర్త కెకె రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైసీపీ ఉత్తర నియోజకవర్గం నూతన ఏడాది క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డివి ఎక్యూటివ్ ఎడిటర్ సత్యనారాయణ రాజు, నగర కార్యదర్శులు బాకీ శ్యాం కుమార్ రెడ్డి, షేక్ బాబ్జీ, విశాఖ ఉత్తర నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు నంబళ్ల ఈశ్వరరావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శ్రీదేవివర్మ, గరికిన. గౌరి, పీలా.వెంకటలక్ష్మి, పార్టీ శ్రేణులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



ఎన్ఏడి న్యూస్‌లీడర్: విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాల యం నందు ప్రభుత్వ విప్ గణ బాబు చేతులు మీదుగా 40,41 వార్డులకు చెందిన బి సత్యవతి, ఎస్ఆర్ భానులకు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా వారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 5,50,000/-లను ఎంఎల్ఏ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యనిర్వాహకార్యదర్శి పొలమరశెట్టి శ్రీను, కుట్టకార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

గవర వధూవరుల పరిచయ వేదికకు స్పందన




ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: గౌరవ వధూవరుల పరిచయ వేదికకు అపూర్వ స్పందన లభించింది. ఈ మేరకు స్థానిక జీవీఎంసీ 40 వార్డ్ పరిధి మర్రిపాలెం శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో గవర వదువరుల పరిచయ వేదిక కార్యక్రమం జరిగింది. ఈ మేరకు వధూవరుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పిల్లల పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో కాండ్రేగుల దుర్గా ప్రసాద్, సంఘ సభ్యులు ఎస్ అప్పారావు,ఎస్ కామేశ్వరరావు,ఎస్ బుజ్జి, శ్రీనివాసరావు వి సత్యనారాయణ, అప్పారావు దుర్గాలు, అప్పారావు మాస్టర్, నర్సింగ్ రావు, బి వరలక్ష్మి, స్వరాజ్యలక్ష్మి, సురేష్ హరీష్ బి బుజ్జి, అధిక సంఖ్యలో వధూవరుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విజయరామరాజుపేట శ్రీకృష్ణ మందిరంలో, భోగీరోజు జరగబోయే గోదాదేవి కల్యాణం నిమిత్తం ఆదివారం కృష్ణ మందిరంలో పసుపు కొనుట, పెళ్ళిరాట వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయరామరాజుపేట గ్రామ మహిళలు, పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేసిరాజు శేషగిరిశర్మ, యాదవ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో జరిగినది.

-న్యూస్‌లీడర్, అనకాపల్లి

పింఛన్ల పెంపుపై పైలా హర్షం




మాడుగుల, న్యూస్‌లీడర్: వృద్ధాప్య, వితంతు పింఛనుదార్లకు సంక్రాంతి కానుకగా నెలకు వెయ్యి రూపాయల నుంచి రెండువేల రూపాయల వరకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డికే దక్కిందని ఏపీ జన్మభూమి సమన్వయకర్త, పైలా ఫౌండేషన్ అధినేత పైలా ప్రసాదరావు ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీగా మరోసారి రుజువైందన్నారు. రాష్ట్ర విభజన జరిగి లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి మెరుగైన సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆటోలకు, ఇతర మోటార్ వాహనాలకు లైఫ్ ట్యాక్స్ రద్దు చేయడం హర్షనీయమన్నారు. రాష్ట్రం కోసం రాత్రి పగలు కష్టపడి పనిచేస్తున్నారన్నారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న చంద్రబాబును వచ్చే ఎన్నికలలో మళ్లీ గెలిపించాలని పైలా ప్రసాదరావు కోరారు.

రేషన్ డీలర్ల కమిషన్ పెంపుపై డీలర్ల హర్షం

మాడుగుల, న్యూస్‌లీడర్: రేషన్ డీలర్లకు సంక్రాంతి కానుకగా ప్రభుత్వం కమిషన్ పెంపుదల చేస్తూ ప్రకటన చేసింది. గత కొన్ని నెలలుగా కమిషన్ పెంపు కోసం పోరాడుతున్న రేషన్ డీలర్లకు కాస్త ఊరట లభించింది. రేషన్ సరుకుల పంపిణీ కమిషన్ 75పైసలు ఉండగా మరో 25పైసలు పెంచి కమిషన్ రూపాయి చేసింది. ఈ విషయంపై ఆదివారం మాడుగుల మండల రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షులు చింతా సోమకేశవరావు, చింతామూర్తి, పెంటకోట జగన్నాథరావు హర్షం వ్యక్తం చేశారు. కందిపప్పు పంచదార, రాగులు, బియ్యం, జొన్నలకు ఈ కమిషన్ వర్తిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల రేషన్ డీలర్లు, మండల సతీష్, వీర్ని సురేష్, ఎన్.నానాజీ, శ్రీనాధు లక్ష్మణరావు, ఎంఎం దాసు, జల్లు చిన్నకొండ హర్షం వ్యక్తం చేశారు.

నూకాంబిక నగర సంకీర్తన



అనకాపల్లి, న్యూస్‌లీడర్: పోతురాజు సిండికేట్ వారి ఆధ్వర్యంలో శ్రీనూకాంబికా అమ్మవారి భజన్త బృందం వారి సమక్షంలో ఆదివారం ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నగర పురవీధులలో ఆలయం నుంచి పీలావారి వీధి, గంగిరావిచెట్టు, సంతోషిమాత ఆలయం, వేగి గౌరీషు గారి వీధి తదితరు విధులు మీదుగా ఆలయానికి చేరుకుంది. శ్రీనూకాంబిక అమ్మవారి దేవస్థానం మాజీ ఛైర్మన్ కొణతాల వెంకటరావు పర్యవేక్షణలో ఐదు సంవత్సరాలుగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సభ్యులు ఆళ్ల రాము, కొణతాల తారకేష్, పీలా ఉమా మహేష్, మొల్లేటి లక్ష్మి, తేజశ్రీ భక్త జన సభ్యులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక లీడర్ ఉత్తరాంధ్ర జోన్

సీతంపేట న్యూస్ లీడర్.సీతంపేట సామాజిక ఆస్పత్రిలో గిరిజనులకు మరింత మెరుగ్గా వైద్య సేవలు అందించేందుకు దంత వైద్యులు పనిచేయుటకు ఆసక్తిగలవారు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీవో ఎల్ శివశంకర్ ప్రకటనలో తెలిపారు .దంత వైద్యులుగా పనిచేయుటకు బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సైన్స్ పూర్తి చేసిన వుండాలి ,అర్హత ఆసక్తి గలవారు ఈ

దరఖాస్తులు ఆహ్వానం

నెల 22వ తేదీ లోపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు .పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించగలరు అని వివరించారు

విశాఖపట్నం సోమవారం14-1-2019

క్యాంటీన్ కమిటీ ఎన్నికల్లో ఎస్‌బీసీఈయూ ప్యానెల్ విజయం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ రక్షణ రంగంలో ప్రతిష్ఠాత్మక సంస్థ షిప్ బిల్డింగ్ సెంటర్ (ఎస్‌బీసీ)లో ఫ్యాక్టరీస్ యాక్ట్-1948 ప్రకారం క్యాంటీన్ మేనేజింగ్ కమిటీ ఎన్నికల్లో ఎస్‌బీసీ సివిలియన్ ఎంప్లాయీస్ యూనియన్ ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో నక్షత్రం గురుపై పోటీకి దిగిన రాంపిల్లి శ్రీనివాస్‌కు 308 ఓట్లు గెలుపొందినట్టు ఎన్నికల ముఖ్య అధికారి కెప్టెన్ సంజయ్ కుమార్ ప్రకటించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రి జగన్ మోహన రావు, ఐఎన్‌సీఈ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఈసరి శ్రీనివాసరావు సారధ్యం వహించిన ఈ క్యాంటీన్ కమిటీ ఎన్నికల్లో వరుసగా నాలుగో సారి విజయం సాధించిన ఎస్‌బీసీసీఈ యూనియన్ ప్యానెల్‌కు సీఐటీయూ నగర కమిటీ, డిఫెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ రెడ్డి వెంకట రావు అభినందనలు తెలియజేశారు.

7వ వార్డులో వైసీపీ నేత వంశీ చీరల పంపిణీ

7వ వార్డులో అప్పుగర్ దగ్గరలో గల శివగణేష్ నగర్‌లో మత్స్యకార గ్రామంలో తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త శ్రీనివాస్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒక అవకాశం ఎమ్మెల్యేగా ఇస్తే మీ అందరికి మరిన్ని సేవకార్యక్రమలు చేస్తా నని హామీ నిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయ కులు, మా



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న వైసీపీ నేత వంశీ

జీ కార్పొరేటర్ పేర్ల విజయచంద్ర ,వాసుపల్లి యల్లాజి ప్రజలు పాల్గొన్నారు.

ప్రకటనలకే పరిమితం అభివృద్ధి శూన్యం : మళ్ళ



జగన్ రావాలి జగన్ కావాలి కార్యక్రమంలో పాల్గొన్న మళ్ళ

మల్కాపురం, న్యూస్‌లీడర్: అధికార తెలుగుదేశం పార్టి అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెబుతున్నప్పుటిని పశ్చిమ నియోజక వర్గంతో అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉందని నగర వైస్సార్ సీపీ అధ్యక్షుడు మళ్ల విజయ ప్రసాద్ అన్నారు మల్కాపురం జీవీఎంసి 49 వార్డు తెలకల వీధిలో శనివారం 49 వార్డు వైస్సార్‌సీపీ మహిళా నాయకురాలు దాడి వెంకట రత్నం అధ్వర్యంలో జగన్ రావాలి జగన్ కావాలి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన మళ్ల విజయ ప్రసాద్ మట్లాడుతూ వైస్సార్‌సీపీ అధినేత వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలు ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టి ప్రజా వ్యతిరేక విధానాలు పై తెలుగుదేశం పార్టి నిర్వాకాన్ని ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో 46, 47వ వార్డు వైస్సార్ సీపీ ఇన్ ఛార్జ్ దాడి సత్యనారయణ 48 వార్డు మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు వైసీపీ నాయకులు కొల్లి నూకరెడ్డి చట్టి నూకరాజు ధర్మాన అప్పారావు మల్ల ధనలత వైసీపీ నాయకులు మహిళలు పాల్గున్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు అండ

మల్కాపురం,న్యూస్‌లీడర్ జీవీఎంసి 49వ వార్డు ప్రకాశ్ నగరలో శ్రీ విఘ్నశ్వర వెంకట సాయి వికలాం గుల సంఘం లో 49వ వార్డు టిడిపి అద్యక్షుడు ఆధ్వ ర్యంలో కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్బంగా టిడిపి అధ్యక్షుడు మజ్జి సోమేష్ మట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఎన్ టిఅర్ భోరోసా పెన్షన్ వెయ్యి నుండి రూ.2వేలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయిడుదే అని అన్నారు .ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నశ్వర వెంకట సాయి విక లాంగుల సంఘం అధ్యక్షుడు ఎస్ .శ్రీనివా సరావు పాల్గొన్నారు



కేక్ కట్ చేస్తున్న మజ్జి సోమేష్

ఐటీడీఏలో సంక్రాంతి సంబరాలు

సీతరాపేట న్యూస్‌లీడర్: సీతంపేట ఐటిడిఎ పిఓ శివశంకర్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు విశేష జనాదరణ ఉంది.ముందుగా సీతంపేట ప్రధాన ముఖద్వారం నుండి మేళాతాళాలతో, డప్పులు వాయిద్యాలు, డాన్సులతో యం డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు చేరుకుని భోగి నిర్వహించారు. ఈసందర్భంగా పిఓ యల్.శివ శంకర్ మాట్లాడుతూసనాతన ఆచారాలను ముందు తరాలకు అందించడమే సంక్రాం తి పండుగ విశేషం అని కొనియాడారు. అనంతరం ముగ్గులు వంటల పోటీల్లో పాల్గొన్నా వారికి బహుమతులు అం దజేశారు.



సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న శివశంకర్

పాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ జయకృష్ణ మాట్లాడుతూ సీఎంచంద్రబాబు నాయుడు పండుటాకులకు పెన్షన్ రెట్టింపులో దానికి నిర్ణయం తీసుకున్నందుకు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువు రు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీసులకు వాహన యోగం



వాహనాలను ప్రారంభిస్తున్న ఎస్పీ పాలరాజు

విజయనగరం, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవలను ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు నూతన వాహనాలను అందజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాకు 15 నూతన పోలీసు వాహనాలను కేటాయించడం జరిగిందని జిల్లా ఎస్పీ జి.పాలరాజు తెలియజేశారు. వాహనాలను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.పాలరాజు జెండా ఊపి ప్రారంభించారు. పోలీసు స్టేషన్ల అధికారులకు అందజేయడం జరుగుతుందన్నారు. వీటిలోఇన్నోవా వాహనం, ఒక టుఫాన్ వాహనం, 2 బొలోరో వాహనాలు,11 ఎం.టి.యు.వి వాహనాలు న్నాయి. విజయనగరం 1వ పట్టణం పోలీసు స్టేషన్‌కు, విజయనగరం 2వ పట్టణం పోలీసు స్టేషన్, ఎస్.కోట, జామి, బొబ్బిలి రామభద్రపురం పార్వతీపురం రూరల్ చినమేరంగి పోలీసు స్టేషన్‌లకు ఒక్కొక్కటి వాహనాలను జిల్లా ఎస్పీ అందజేశారు. జిల్లా హెడ్ క్వాటర్‌లో 4 వాహనాలను ఉంచడంజరిగిందన్నారు. ఎక్కడైనా ఎదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఈ వాహనాలను ఉపయోగించుకొని త్వరితగతిన గమ్యస్థానాలను చేరుకొని ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు వీలవుతుందని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు, క్షతగాత్రులను తక్షణ వైద్య సహాయం అందించేందుకు ఉపయోగిస్తామన్నారు. అలాగే జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్‌లకు కంప్యూటర్ పరికరాలను, జెరాక్స్ మెషిన్‌లను, స్కానర్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఎస్డీఐని సందర్శించిన నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ



స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌న్ సందర్శిస్తున్న డాక్టర్ కృతిక శుక్లా

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో ఆరిలోవలో నిర్వహించబడుతున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇనిస్టిట్యూట్‌ను ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృతిక శుక్లా సందర్శించారు. వివిధ ప్రయోగశాలలను పరిశీలించి బోధనా విధానాలను వాటిని మరింత మెరుగు పరిచే పద్ధతులను అధ్యాపకులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇన్స్టిట్యూట్ లో కొత్తగా ప్రవేశ పెడుతున్న మూడు కోర్సుల ప్రయోగశాలలను ప్రారంభించారు. దేశీయంగానే కాకుండా, విదేశాలలో కూడా ఉద్యోగాలు పొందేలా "ఓం కాప్" సంస్థతో అనుసంధానించుకునే అవగాహనా ఒప్పందాన్ని ఎస్డీఐ సెక్రటరీ కె.నగేష్ ద్వారా కుదుర్చుకున్నారు. గత రెండేళ్ళలో ముప్పైకి మించిన కోర్సులలో ఐదు వేలమందికి గుణాత్మక శిక్షణ నిచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నందుకు తోడ్పడిన హెచ్‌పీసీఎల్ యాజమాన్యాన్ని కొనియాడుతూ ఇలాంటి సమాజ హిత కార్యక్రమంలో తాము కూడా మరింత తోడ్పాటు అందిస్తామని తెలియజేశా రు.కార్యక్రమం లో కార్యదర్శి నగేష్, ప్రిన్సిపాల్ నరసింహ దాసు, సీనియర్ మేనేజరు మహేష్, పల్లి శ్రీనివాసరావు, 400 మంది సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గంకల అప్పారావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: 37వ వార్డు పరిధిలో గల ఇందిరానగర్-5 గ్రామంలో గల కమ్యూనిటీ హాల్ నందు 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు అధ్యక్షతన వార్డు కమిటీ సమావేశం జరిగినది. రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు భరోసా ఫెన్షన్‌లు ఫిబ్ర వరి నెల నుండి 12 రకాల పెన్షన్లలను రెట్టింపుచేసిన సీఎంచం ద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసారు అనంతరం ఇందిరానగర్-5 గ్రామ మహిళలు ఆద్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలలో గెలిచినా వారికి బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో వృద్దులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్ రెట్టింపు చేయడం అభినందనీయం

మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ

విజయనగరం,న్యూస్‌లీడర్ : వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు కొత్త సంవత్సరంలో రెట్టింపు సంతోషాన్ని కలిగిస్తూ పింఛన్ మొత్తాన్ని రెట్టింపు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. శనివారం ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పింఛన్ లబ్ధిదారులకు రెట్టింపు భరోసా అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పింఛన్‌దారులందరూ అండగా ఉండాలన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేద ప్రజల కంటనీరు తుడిచే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకుని అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెడుతూ సమర్ధవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా రేయింబవళ్ళు కష్టపడుతూ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరిపాలన అందిస్తున్నారన్నారు.

ఫింఛన్లు పెంపుపై హర్షం

మెంటాడ న్యూస్‌లీడర్ : పింఛన్లు రెట్టింపు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని మండల వైస్ ఎంపీపీ చలుమూరి వెంకటరావు అన్నారు. రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నా రాష్ట్ర ప్రజలు సంక్షేమం కోసం టీడీపీ కృషి చేస్తుందన్నారు. మెంటాడలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న వాటి కన్నా 50కు పైగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఈ నెలలో పండగ కానుకగా రైతులకు రుణమాఫీ పూర్తిగా అందించడం జరుగుతుందన్నారు. జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో సమస్యలు అతి తక్కువగా సమోదయ్యాయని అన్నారు. ఇందుకు ప్రభుత్వ పనితీరే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గెద్ద అన్నవరం, గొర్లె ముసలినాయుడు,కొరిపల్లి చిన్నంనాయుడు, పల్లి సింహాద్రి పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో ఒకరి మృతి



ఏనుగుల దాడిలో మృతి చెందిన నిమ్మక ఫకీరు

కొమరాడ, న్యూస్‌లీడర్: జిల్లాలో గత నాలుగు నెలలుగా ఏజన్సీ ప్రాంతాలను ఏనుగుల భీభత్సం చేసి పంటలను నాశనం చేయడమేకాకుండా పలువురిని గాయపరుస్తున్నాయి. ఒక వైపు ఒరిస్సా సరిహద్దు జిల్లాల నుంచి ఇవి రావటంతో ఆంధ్రా అటవీ శాఖ అప్రమత్తం అయ్యేలోగా అవి తరలిపోతున్నాయి. గిరిజనులు ఏ సమయంతో ఏమౌతుందో అనే బిక్కమొఖంతో కాలం నెట్టుకొస్తున్నారు. జిల్లాలో కొమరాడ మండలం కెమిశిల పంచాయితీ నాయుడు వలస గ్రామంలో అడవి ఏనుగుల దాడిలో నిమ్మక ఫకీరు (62) గాయపడగా వెంటనే స్థానికులు పార్వతీపురం ఏరియా ఆసు పత్రికి తరలించేదందుకు ప్రయత్నించారు. అయితే దారిలోనే అతను ప్రాణాలు విడిచాడు. దాంతో ఫకీరు కటుంబీకులతో పాటు గ్రామస్థులంతా భయ బ్రాంతులైయ్యారు. ఒక్కసారి మూకుమ్మడిగా అవి దాడి చేయడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గ్రామస్థులు తలోదిక్కు పరుగులు తీస్తున్నారు.

15న ముగ్గుల పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: చిన్న వాల్తేర్‌లోని రెల్లి వీధి గ్రామ సంఘ ఆధ్వర్యంలో ఈనెల 15న సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటనుంచి సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలను 18వ వార్డులోని రెల్లి వీధిలో నిర్వహించనున్నట్లు రెల్లి వీధి గ్రామ సంఘం అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. చెన్న గౌరీశంకర్ పేర్కొన్నారు. ఆదివారం సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా సంఘ పాలకవర్గ సభ్యులు గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం సంఘ అధ్యక్షుడు గౌరీ శంకర్ మాట్లాడుతూ ప్రతి ఏటా తమ గ్రామ ప్రజల ఆనందాలను మరింత రెట్టింపు చేయుటకు పర్వదినాల్లో వివిధ ఆటలు పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు విలువైన బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెల్లి వీధి కుల పెద్దలు చెన్న కనక రత్నం, కుప్పిలి నారాయణరావు, చెన్న నాగరాజు, ఆర్. పోలా రావు, ఆకుల బాబురావు, మోహన్, అప్పల రాజు, తదితరులు పాల్గొని సంక్రాంతి, మరిడిమాంబ ఉత్సవాలను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సభ్యులు

31వ వార్డులో పేదలకు బియ్యం పంపిణీ



పేదలు బియ్యం అందిస్తున్న గోపాలరెడ్డి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ కుమార్తె ప్రియాంకా గాంధీ 47వ జన్మదిన వేడులకను నగర కాంగ్రెస్ కార్యదర్శి కె గోపాల్‌రెడ్డి నిర్వహించారు. ప్రియాంకా గాంధీ జన్మదినం సందర్భంగా 31వ వార్డు కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో 33వ వార్డు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంగారమ్మ, నాగల రవణమ్మ, పి రవణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్ల పంపిణీ

శ్రీకాకుళం, న్యూస్‌లీడర్: ప్రతియేటా సంక్రాంతి ముందు గిరిజనప్రాంతాలనుండి శ్రీకాకుళంవస్తున్న ఆదివాసీలకు నూతన వస్త్రాలు,దుప్పట్లు ఇచ్చి అదుకోవటం గత కొంతకాలంగా ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే గిరిజనులకు బట్టలు,దుప్పట్లు పంపిణీ చేసి. దాతృత్వాన్ని చాటుకున్నారు. స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్.వి.వి. ప్రసాద్ కార్యదర్శి బి వి.రవిశంకర్, నూతనంగా ఎన్నికైన గవర్నర్ కూన వెంకటరమణ మూర్తిని వాకర్స్ అంతా అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ప్రతినిధులు ఎస్.సంజీవరావు, ఎన్.వి. రమణ,జామి విష్ణు మూర్తి, మోహన్,మల్లిబాబు, బాక్సింగ్ కోచ్ ఎం.ఉమామహేశ్వరరావు, జి.ఆనంద రావు, కాశిలు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన గ్రామంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

గాజువాకలో నోవుస్ క్రికెట్ అకాడమీ ప్రారంభం

గాజువాక,న్యూస్‌లీడర్ గాజువాక గంగవరం పోర్టు రోడ్డులో అత్యద్భుతంగా నిర్మించిన క్రికెట్ అకాడమీ ప్రముఖుల చేతుల మీదుగ ప్రారంభమైంది. రెండున్నర ఎకరాల సువిశాల ప్రాంగణంలో అకాడమీని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ కె.పార్ధసారధి, మెంబర్ జిల్లా పురుషోత్తం రెడ్డి జిల్లా క్రికెట్ సంఘం వైస్ ప్రెసిడెంట్ శానాటి గౌరీ ప్రసాద్,చేతుల మీదుగా ఈ అకాడమీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్మార్ట్‌సిటీగా దినదినాభివృద్ధి చెందుతున్న గాజువాక లో ఇలాంటి అకాడమీని నిర్మించి.. నియొజకవర్గ కీర్తి ప్రతిష్టల్లో ఈ అకాడమీ నిర్వాహకులు కూడా భాగస్వాములయ్యారని కీర్తించారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ కె.పార్ధసారధి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రికెట్‌ను నేర్చుకోవా లని, సంఘంలొ క్రికెట్ అటగాళ్ళకు మంచి పేరు ఉందని అయన అన్నారు.అకాడమీకి కోచ్‌లుగా ఇండియా తరుపున అండర్15,అండర్19 అడిన పి.ఎ.వి.ఎన్ రాజు ను,పిల్లా శ్రీనివాస్ లను నియమించారు. ప్రాంతంలో ఇంత చక్కగా క్రికెట్ అకాడమీ నిర్మించిన నిర్వాహకులను, నోవుస్ క్రికెట్ అకాడమీ స్థలాన్ని కెటాయించిన నోవుస్ ఫ్లోరన్స్ విలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ వరదా ధర్మేందర్ ను, నోవుస్ క్రికెట్ అకాడవీ కొ-ఆర్డినేటర్ జిల్లా క్రికెట్ సంఘం వైస్ ప్రెసిడెంట్ శానాటి గౌరీ ప్రసాద్ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అభినం దించారు.



క్రీడా మైదానాన్ని ప్రారంభిస్తున్న పల్లా శ్రీనివాసరావు

వైభవంగా సంక్రాంతి సంబరాలు : ఎంపీపీ

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : స్దానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిడిఓ ఎం.రేణుక ఆద్వర్యం లో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. ఈ సంబరాల్లో స్దానిక ఎంపిపి తర్ర రామకృష్ణ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రాదాయాలను భావితరాలకు తెలియ జేసేందుకే ప్రభుత్వం సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎఎంసి చైర్మెన్ వెలమల విజయలక్ష్మీ, తహాశీల్దార్ వి.శివబ్రహ్మానంద, మండల టిడిపి అధ్యక్షుడు బోయిన రమేష్, కొత్తమ్మతల్లి మాజీ ట్రస్టు సభ్యులు గోవిందరాజులు సంక్రాంతి పండుగ అవశ్యకత గూర్చి వివరించారు. ఈ సందర్బం గా బోగి మంట వేసారు. ఈ సంబరాల్లో ప్రదర్శించిన ఎరుకుల సోది, గంగిరెడ్లు వేషదా రణలు ఆకట్టుకున్నా యి. చిన్నారులు ప్రదర్శించిన బాల్య వివాహాలు వల్ల జరిగే నష్టాలు గూర్చి వేసిన నృత్య గేయాలు అందరిని అలరించాయి. మహిళలు తయారు చేసిన పిండి వం టలు, ముగ్గులు పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ సంబరా ల్లో పాల్గొన్న చిన్నారులకు, ముగ్గుల పోటీలు, వంటల పోటీలలో గెలుపోందిన వారికి ఎంపిపి చేతులు మీదుగా బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీలు వెలమల కామేశ్వర రావు, పట్ట సింహా చలం, వ్యవసాయశాఖా ధికారి ఎన్. శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి టి. నారాయణరావు, మాజీ సర్పంచ్ లక్ష్మణరావు ఉన్నారు.



బోగీ మంటలు వేస్తున్న ఎంపీపీ రామకృష్ణ

జానపదులతో జాగృతమైన సంబరాలు

విజయనగరం, న్యూస్‌లీడర్: సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించాలని, బావితరాలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పార్లమెంటు సభ్యులు పి.అశోక్‌గజపతిరాజు అన్నారు. స్థానిక అయోధ్యామైదానంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలకు ముఖ్యఅతిధిగా ఆయన వచ్చారు. ఏ కారణాల చేతనైనా పండు గజరుపుకోలేని పేదల కోసం ప్రభుత్వం సంబరా ల ను నిర్వహిస్తున్నాదని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ ప్రజల సంతోష సూచికలు పెరగాలని ఆక్షాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత , తదితర ప్రజాప్రతినిధులు, అధి కారులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నర్తనశాల డాన్స్ అకాడమీ నృత్యకళాకారులు, గజల్‌వినోద్, ప్రదర్శనలతో పాటు జానపద కళారూపాలు, కూచిపూడి నృత్యం శాస్త్రీయ సంగీం, డప్పు గీతాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ముందుగా ఆనందగజపతి ఆడిటోరియంలో తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలు వేశారు. గొబ్బెమ్మపాటలు, కోలాటం, కర్రసాము, కొమ్ముదాసరి, బుడబుక్కలు, జంగమ్మ దేవరలు, హరిదాసులు, గంగిరెద్దులు, చెక్కభజనలు తప్పెటగుళ్ళు, యడ్లబళ్ళు, గాలిపటాలు, ముగ్గులపోటీలు, చెక్కభజనలు సంగిడి ప్రదర్శనలతో పాటు క్రీడా పోటీలు ప్రభుత్వ స్టాల్స్ అలరించాయి. పలెవాతావరణాన్ని నగరం నడిబొడ్డుకు తెచ్చిన సంబరాల్లో జిల్లా కలెక్టర్ ఉదయం 5గంటలకు శ్రాస్తోక్తంగా గోమాతకు పూజలు నిర్వహించి భోగిమంటవేసి ప్రారంభించారు.



భోగీ మంట వేస్తున్న కలెక్టర్ హరిజవహర్‌లాల్

పండగల దృష్ట్యా ముమ్మర గస్తీ : జిల్లా ఎస్పీ

విజయనగరం, న్యూస్‌లీడర్: సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవడానికి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జి. పాలరాజు ఆదేశించారు. మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని శనివారం విజయనగరం ఆర్మ్‌డ్ రిజర్వు సమావేశ మందిరంలో నిర్వహించారు. ఆదేశించారు. పండగ దృష్ట్యా ప్రజలందరూ వారి సొంత గ్రామాలకు వెళ్ళడం వలన ఆర్‌టిసి కాంపెక్సులలో,రైల్వే స్టేషన్‌లలోనూ ప్రమాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని, ప్రయాణీకులకు ఎటువంటి ఆటంకం లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. నిత్యం ముఖ్యకూడళ్లలో వాహనాల తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎల్.హెచ్. ఎం.ఎస్ ద్వారా తాళం వేసి ఉన్న ఇల్లను గుర్తించివాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని. రాత్రి , పగటిపూట గస్తీ ఏర్పాటు చేయాలని మఫ్టీ సిబ్బందిని నియమించి అనుమానస్పద వ్యక్తుల కదలికలను గుర్తించి, నేరాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.అను క్షణం సి.సి కెమేరాలను పర్యవేక్షణ చేయాలని కోరారు. కోడి పందేలు, పోట్టేల్ల పందేళ్ళు, పేకాట మెదలగునవిజరగకుండా ముందస్తు సమాచారాన్ని సేకరించి అట్టి చర్యలు జరగకుండా తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం, గత మాసంలో నమోదు అయిన, దర్యాప్తులో ఉన్న కేసులను, తీవ్రమైన మరియు చిన్న తరహా కేసులనుపోలీసు స్టేషన్లు వారిగా సమీక్షించి, కేసులు దీర్ఘకాలంగా దర్యాప్తులో ఉండుటకు గల కారణాలను సంబంధిత పోలీసు అధికారులను అడిగి తెలుసుకొని, ఆయా కేసులలో చేపట్టాల్సిన చర్యల గురించి పోలీసు అధికారులకు జిల్లాఎస్పీ జి.పాలరాజు తగిన సూచనలు, సలహాలను ఇచ్చి, మార్గ నిర్ధేశం చేసారు.



సంచలన వార్తా పత్రిక
లీడర్
సాహిత్యం-సంగీతం
7
విశాఖపట్నం
సోమవారం 14-1-2019

ప్రతి సోమవారం
రైటర్స్ అకాడమీ
వారం వారం విపుల సాహిత్య విహారం

కథా కళాఖండాల సోమయాజి చాసో అక్షరాలా చిరంజీవి



కాలానికి నిలబడే కథలు నావి అని ఆత్మవిశ్వాసంతో చెప్పిన చాసో 1942 లో ప్రచురితమైన చిన్నాజీ కథ తో మొదలు పెట్టి 1979లో కప్పు కథ వరకూ రాసిన నలభయి కథలే, చాసో కథల సంపుటి గా విశాలాంధ్ర వారి ప్రచురణ తెలుగు సాహిత్య లోకానికి సుపరిచితం. ఇంకా పణుకుల వాగు, పెంకు పురుగు వంటి ప్రచురితమైన కథలు ఒక పది వరకూ కలిపితేనే చాసో సమగ్ర కథా సంపుటి అవుతుందని, అయితే చాసో యే తన జీవిత కాలంలో వీటిని సంపుటీ కరించ లేదని, అందువల్ల ఇప్పుడు వాటిని కలిపి ప్రచురణ కు ఇవ్వడమా వద్దా అన్నది ఒక సంశయం వుందని చాసో కుమార్తె చాగంటి తులసి కొన్నాళ్ళ ముందర ఒక సంభాషణ లో అన్నారు. 2014-15 చాసో శత జయంతి వత్సరం గా జరిగింది. ఈ ఏడాది చాసో 104 వ జయంతి వత్సరం. చాసో రాసిన మొత్తం కథలు, కొన్ని నాటికలు, పత్రికలకు, రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలు, అరుదైన ఫోటోలు, చాసో సప్తతి సంచికలో వచ్చిన వ్యాసాలు అన్నీ కలిపి "చాసో దర్శనం" గా ఒక విలువైన ప్రచురణ తీసుకు రావలిసిన అవసరం మాత్రం వున్నది.

చాసోకు కేవలం కథా రచయిత గానే కాక అభ్యుదయ రచయితల సంఘాన్ని ఆంధ్రలో (1942) శెట్టి ఈశ్వర రావు, చదలవాడ పిచ్చయ్యలతో కలిసి వ్యవస్థాపించిన వాడు గా, భావ కవిత్వ ధోరణి ని వ్యతిరేకించిన వాడు గా, స్వాతంత్ర్యోద్యమ కాలపు భారత దేశంలో అంతర్భాగమైన తెలుగు గ్రామీణ జీవనాన్ని, బడుగు రైతాంగ, దిగువ మధ్య తరగతి జీవితాలలో వస్తున్న మార్పులను గమనించి, వారు తీసుకున్న తెగింపులను కథలకెక్కించినవాడు గా ఒక సుస్థిర స్థానం వున్నది. చాసో కథలలో పాత్రలు ఏవో సిద్ధాంత చైతన్యాలతో కాక తమ ఎరుక మేరకు, తమ జీవన అవసరాలను తెలుసుకుని, తమకు అందుబాటులో ఉన్న మార్గాలను వెతుక్కుంటాయి. ఇలాంటి పరిస్థితులు ఆ పాత్రలకు ఏర్పడడంలో సమాజపు పరిస్థితుల బలవత్తరమైన నేపధ్యం ఉంటే వాటిని పాఠకులు అర్థం చేసుకోవలసిందే తప్ప రచయిత అందుకు ఎట్టి సహాయం చేయడు. ఇది చాసో పద్ధతి. చాసోదే కాదు, ఉత్తమ కథకుల ధోరణి ఇదే. ఇందుకు చాసోకు చెహోవ్ మార్గదర్శి. చెహోవ్, గోర్కీ కి రాసిన ఒక ఉత్తరంలో "మీరు వెన్నెలను, అడవిని వేరు వేరుగా వర్ణిస్తున్నారు. అంతకన్నా మంచి పద్ధతి వెన్నెలలో అడవి ఎలావుందో చెప్పడం" అని సూచిస్తాడు. చెహోవ్ తన చేతి దీపం గా గురజాడ దారిలో, చాసో విజయనగరాన్ని తెలుగు కథ కు ఆద్యసింధువుగా, కదలి తీరంగా మలిచాడు. చాసో కథలలో జీవన వాస్తవికత, తెలుగు సాహిత్యంలో సామాజిక వాస్తవికత అన్న పదబంధం ప్రాచుర్యాన్ని పొందడానికి దశాబ్దాల ముందరే, అటు జీవితాన్ని, ఇటు సమాజాన్ని కూడా ఒడుపు గా చూపిస్తూ కొత్త తీరాలకు సాగిపోయింది.

చాసో కథలను చూసి సంగీత ప్రియులు వాటిలో సంగీత స్వర లయల ప్రవీణత కనిపిస్తుందన్నారు. చిత్రకారులకు ఆ కథలలో ఎన్నో రంగుల బొమ్మలు కనిపించాయి. నిజానికి ఇంకా ఆ బొమ్మలను మనం వేయాల్సి వుంది. కథలంటే చెవులు కోసుకునే వారికి విహరించడానికి, వీలయితే నివసించడానికి యాభై కథా ద్వీపాలను ఇచ్చి వెళ్ళిన రాబిన్సన్ క్రూసో, మన విజయనగరం చాసో. "విజయనగరం ప్రాంతం గురించే కథా నేపధ్యం గా రాసినా నా కథలలో ప్రపంచం అంతా కనిపిస్తుంది" అన్న చాసో మాటలు అక్షర సత్యాలు.

చాసో స్త్రీ పాత్రలు చలం స్త్రీ పాత్రల కన్నా గడసరులు, ఇంగితంతో ప్రవర్తించి, జీవితాన్ని అన్ని విధాలా నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తాయి. అసాధ్యమైన ఉద్వేగాలు నడిపిస్తే నడిచి మనుష్యులు జీవితంలో సుఖం పొందడం అనే లక్ష్యం కోసం సాహసాలు చేయడం చలం పాత్రలలో మనకు కనిపిస్తుంది. చాలా సందర్భాలలో చలం స్త్రీ పాత్రలు ఆ సుఖాన్ని తమ జీవితంలో పొందాయా, నిల బెట్టు కోగలిగేయా అన్న ప్రశ్నలు ఉండనే ఉన్నాయి. చలం కథలను చాసో నచ్చుకోకపోవడానికి వాటిలోని ఊహాంచల సాహసికాంశం ఒక ముఖ్య కారణం కావచ్చు. అవి నేల విడిచి సాము చేశాయి, తమ జీవన అవసరాలకు మించి ఆవేశించి స్పందించాయి, అంటే అది కథకుడి స్వభావం పై కూడా ఆధారపడి వుంటుంది ఎందుకంటే కథ కు సూత్రధారుడు రచయితే కాబట్టి.

లేడీ కరుణాకరం, ఏలురెల్లాలి , చెప్పకు చెప్పకు , బదిలీ కథలలో స్త్రీ పాత్రలు తమ జీవన అవసరాలను ఎరిగి ప్రవర్తిస్తాయి. లేడీ కరుణాకరం కథలో చదువుకోని అందాల శారద, తన భర్త చదువు, అభ్యున్నతి కోసం తన ఆకర్షణను ఉపయోగిస్తుంది. ఏలురెల్లాలి కథలో మాణిక్యాంబ జీవితానికి కి ఒక ఆర్థికమైన దన్ను ఏర్పడడం కోసం తన కన్నా బాగా చిన్న వాడైన కాలేజీ కుర్రాడి తో వైవాహికేతర సంబాధాన్ని, సంతానం కోసం ఏర్పరచుకుంటుంది. చెప్పకు చెప్పకు కథలో తల్లి పాత్ర, భర్త పోయాక, కుటుంబాన్ని పెంచి పోషించాల్సిన దశలో తాను అమ్మకపు వస్తువు గా మారినా, కొడుకు చదువు గురించే, ఉద్యోగం వచ్చి జీవితంలో స్థిర పడ్డం గురించే తాపత్రయ పడుతుంది. ఆ చదువు అబ్బక పోయిన చిన్న కొడుకు, తన లాగే తయారవుతున్న కూతురూ పట్ల మళ్ళా ఏ విధమైన అభ్యంతరాలూ ఉండవు. బదిలీ కథలో యువతి కొంతసేపు పరాయి ఆకర్షణ కు గురైనా, తిరిగి తన కాలు కూడదీసుకోవడం ప్రధానమైన మలుపు.

అప్పుడే స్వాతంత్ర్యం వస్తున్న , పెద్దగా చదువుకోని దిగువ మధ్య తరగతి కుటుంబాలు, జీవితాలలో ఎలా నిలదొక్కుకున్నాయో, విద్య నేర్పడం ఎలా ఒక ముఖ్య అవసరంగా పరిణమించిందో , ఎందుకు పారేస్తాను నాన్నా, వెలం వెంకడు, ఏకరువు, కుంకుడాకు కథలలో చెప్పాడు చాసో. ఒకరకంగా లేడీ కరుణాకరం కథ కూడా విద్యా నేర్పడం, జీవితంలో నిలదొక్కుకోవడానికి చెందినదే. ఎటొచ్చీ దారులు వేరు. రెండవ ప్రపంచ యుద్ధ కాలపు ప్రస్తావన భల్లూక స్వప్నం కథ లోనూ, పరబ్రహ్మం మొదటి వాక్యాలలోనూ, చేసిన చాసో, ఏకరువు కథ లోని ఉత్తమపురుషలో కథ చెప్తున్న పాత్రను, థామస్ హండ్ "అన్ నోన్ సిటిజెన్" పోలికలో రచిస్తాడు. అది కవిత, చాసో రాసినది కథ కావడం రూప బేధం. రథ యాత్ర, దుమ్ములగొండె కథలు చాసో మాటలను రంగులలో ముంచి చిత్రించిన పికాసో బొమ్మలు.

తొలినాళ్ళలో రాసిన ఊహా ఊర్వశి(1945) భావ కవిత్వం పై ఒక జాడింపు. ఎంపు(1945) బిచ్చగాళ్ళ జీవితంలో వచ్చిపడే ఒక స్వయంవర సమస్య. మాతృధర్మం (1946) మనిషి పాత్రలు లేని జీవన ప్రాకృతిక ప్రవాహ చిత్రణ. గని నించి ముతక వజ్రాలను తీసే, చెక్కి, మనకు ఒక్కొక్క కథ ఒక్కొక్క చాసో గా అందించాడు చాగంటి సోమయాజులు. తన ముప్ఫయి ఏడేళ్ళ కథా సృజన కాలంలో కూడా ఇరవై ఒక్క ఏళ్ళు చాసో ఏమీ రాయలేదు. అంటే ఈ నలభై కథలను వారు పదహారు వత్సరాలలో రాశారు. వీటిలో అత్యధికంగా ఏడు కథలు నమోదు చేసిన వత్సరం 1942. తరువాత అయిదు కథలను 1945 లో రాశారు. ఇక మిగిలినవన్నీ రెండు, మూడు కథలు అవగా, తన రచనా జీవితంలో చాసో, ఏడాది కి ఒక్క కథ చొప్పున రాసిన వత్సరాలు 1946,1948, 1968, 1970, 1975. ఒక కథను ముప్ఫయి సార్లు రాసి చింపేసిన నిక్కచ్చి నాణ్యతా నియమం చాసో తనకు తాను విధించుకున్న సూత్రం (ఎందుకు పారేస్తాను నాన్నా కథ). ఇతరుల కథలను అలానే ఎంచి ఎంచి చూసిన వాడు చాసో.

ఒక ప్రాంతపు కథలను సంకలనలుగా తెచ్చే పద్ధతికి కూడా చాసో ప్రచురించిన సంపుటి కళింగ కథానికలు దారి వేసిందని చెప్పవచ్చు. ఇలా ఒక ప్రాంతపు కథలను సంకలించిన మొదటి ప్రయత్నం చాసో సప్తతికి వెలువడ్డది. వస్తువు, శిల్పం ఈ రెండింటిలో ఏది ఎక్కువ తక్కువ అన్నదానికి, కొందరు వేరు వేరు సమర్థింపులలో ఏదో ఒక దాన్ని ఎక్కువ చేసి చూపినా, కుటుంబరావు గారితో సహా వస్తువు విషయంలో, చాసో అలాంటి దృష్టి ని అంగీకరించ లేదు. వస్తువూ, శిల్పమూ సమ ప్రాధాన్యత గలవే అని తేల్చి చెప్పాడు, తన కథల్లో దాన్ని పాటించాడు.

కథలలో కవిత్వం వుండాలా అన్నదానికి చాసో దృష్టి, మంచికథ ఎప్పుడూ ఆ లిరిక్ ఇన్ ప్రోజ్ అనే. అయితే ఈ కవిత్వపు పాలు, కథ ను మించిపోయేంతగా వుండకూడదన్నది చాసో మతం. నిజానికి వచన కవిత్వం రాయడం కన్నా కూడా లిరికల్ గా వుండే కథ రాయడం కష్టం. చాసో ఇటువంటిది సాధించాడు అన్నదానికి, మాతృధర్మం, రథ యాత్ర, కుక్కుటేశ్వరము, దుమ్ములగొండె వంటి ఎన్నో ఆయన కథలు శక్తివంతమైన ఉదాహరణలు.

బీద బ్రాహ్మణ, దిగువ స్థాయి రైతాంగ కుటుంబాలు, 1940ల నాటి సమాజపు పెద్దగా చదువులు ఎరగని ఒక అరకొర విద్యావంత మధ్యతరగతి, చదువులకై తహతహలాడే పిల్లలు, వారికి ఎలాగయినా చదువులు చెప్పించి ప్రయోజకులను చేయాలనే కుటుంబ సభ్యులు (తల్లి దండ్రులో, భార్యలో), సమాజమో (ఏకరువు కథలో) , వీరంతా స్వతంత్ర భారత దేశం పెద్ద యెత్తున ఉద్యోగ కల్పన చేసి, చదువుకుంటే ఏదో ఒక ఉపాధిని ఏర్పరుస్తుందన్న, ఆనాటి స్థూల విశ్వా సానికి అనుగుణంగానే స్పందించి అందుకై తమ వంతు శ్రమ ఎలా పడ్డారో, చాసో కథలు చెప్తాయి. అప్పుడే తలలె త్తుతున్న రాజకీయ, వ్యాపార రంగాలు ఎలా వున్నాయో కూడా చాసో తన కథలలో చెప్పాడు. చిన్న చితకా వ్యాపా రాలు చేసే వారు, ఎలా సాంఘిక ఉన్నతి కోసం, తమకు తెలిసిన ఒక్క రాజకీయ, లేదా బిజినెస్ రంగాలలో మోసా నికి (జంక్షను లో బడ్డీ) దిగుతారో, ఎలా తమకు కావలసిన పదవులు చిన్న పూరి స్థాయిలోనయినా పొందుతారో (ప్రెసిడెంట్ లక్ష్మీకాంతం) వంటి కథలలో చిత్రించాడు.

కథలను కళాఖండాలుగా మలచడంలో ఆనాడు గురజాడ తరువాత రాస్తున్న శ్రీపాద, మల్లాది, కొడవటిగంటి, చలం, కవికొండల వేంకటరావు మొదలగు వారిలో ఒక విలక్షణమైన శైలి, అంతర్జాతీయ కథకులను అధ్యయనం చేసిన నిర్మాణ దక్షతా గల వచన నిర్మాత చాసో. నిమగ్నత నూటికి నూరు పాళ్ళు కలిగి కథను రాయడం, తన నిబద్ధతను కథలో అంతఃసూత్రం నిబిడీకృతం చేయడం, చాసో కథకుడిగా నిత్యం పాటించిన విషయాలు. సాహిత్యంలో చాసో స్థానం, తను పాటించిన సంక్షిప్తత, ప్రసాద గుణం, అభివ్యక్తి పై పూర్తి నియంత్రణ, రచనల లోని అభ్యుదయాంశ,బీద సాదలపక్షాన నిలిచే కథలు రాయడం, ఈ అన్నిటి పై ఆధారపడి ఉంది.

సాహిత్య సమాజం ఒక్క తెలుగు లోనే కాక ఎంతో విశాలంగా ఇతర దేశ విదేశ భాషలలో కూడా వున్నది అనే విషయం తెలిసిన మనం, ఈ కథలని అనువాదం చేసి పై భాషలలోకి పం పించేటప్పుడు, ఎటువంటి కథలు ఎంపిక చేసుకుంటే చాసోకు జీవితాన్ని సంపూర్ణంగా దర్శించిన కథకుడిగా గుర్తింపు పెరుగుతుందో, అట్టి ఎంపిక చేయవలసిన అవ సరం కూడా వుంది లేకపోతే, చాసోకు సాహిత్యం గల స్థానం, తెలుగులో ఒకలాగా, ఇతర భాషానువాదాలలో ఒక లాగా మారిపోయే ప్రమాదాన్ని మనం గుర్తించి నివారిం చడమో, లేక సరైన చాసో సృజన చిత్రం ఇతర భాషా పాఠకలోకానికి అందేలా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి వున్నది. ఇది పట్టించుకోకపోతే, ప్రపంచ సాహిత్యంలో చాసో స్థానానికి, స్థలానికి, కాలానికి, సృజన సంపన్నతకి తగు ప్రాతినిధ్యం వుండేలా మనం చేయలేము. వజ్రం ఎప్పటికీ నిలిచే వుంటుంది అన్నట్టు చాసోలు ఎప్పటికీ నిలిచే వుం టాయి. ఈ యాభయి కథా వజ్రాలని మన కాలపు స్పృహ తో అర్థం చేసుకోవడం, అవగాహన ను పెంపొందించుకునే క్రమంలో కొత్త కోణాలను ఈ వజ్రాలకు చెక్కడం ఇవాళ ఈ శతజయంతి వత్సరంలో మన సాహిత్య లోకం చేయాలిసిన పని.

-రామతీర్థ
98492 00385

తన కాలపు సాహిత్య వేత్తల మాటల్లో- చాసో సృజనావిష్కరణం

"చాసో ఈ కథల ద్వారా ఆధునిక జీవితాన్ని వాస్తవ దృష్టి తో చూసి, చూపించాడు. ఈనాటి జీవితంలో గల కశ్మలాన్ని కడగటానికి, అవసరమైన అభ్యుదయ భావాలను పుష్కలంగా అందించాడు. ఎక్కడా తిరోగమన వాదంతో రాజీ పడ లేద్సు కళా స్రష్ట గా అభూత కల్పనలు చేయలేదు. తాను ద్వేషించే అంశాలపై హద్దు మీరిన ఆవేశం చూపలేదు. తనకు సానుభూతి ఉన్న విషయాలను అందలాలెక్కి ఊరేగించ లేదు"

-కొడవటిగంటి కుటుంబ రావు

"తెలుగు కథను ఉన్నత శిఖరాలకు తీసుకు వెళ్ళిన గొప్ప రచయితలను పది మందిని పేర్కొన వలసి వస్తే, ఏదో ఒక వేలితో చాసో ను లెక్కించవలసిందే. ఆయనకు ఎందువల్లనో రావలసినంత ప్రశస్తి రాలేదేమో అనిపిస్తుంది. ఎక్కువ వ్రాయక పోవడం వల్లనో, అట్టే చప్పుడు చేయకపోవడం వల్లనో, తెలుగు వాడై పుట్టడం వల్లనో ఏమో తెలియదు. నలభై ఏళ్ళకు పైబడి కథా వ్యవసాయం చేస్తున్నా, నలభై కథలైనా వ్రాసారో లేదో అనుమానమే. అయినా అవి వేమన గారి గంగిగోవు పాలతో పోల్చ దగినవి.

-నండూరి రామ మోహన రావు

"ఆయన కవితలకు ఆకలీ, దోపిడీ, శోకమూ, శాపమూ, వస్తువో, రీతో కాలేదు లానీ, వాటి ఛాయలు మాత్రం తప్పకుండా కనిపిస్తాయి, అంటే వాటికి కేవలం సామా జిక స్పృహ (మనిషి అన్న వాడికి తప్పదు) మాత్రమే కాక, విరుద్ధ మార్గాలు గా చీలి అంతరంగిక పోరాటానికి దిగి వున్న సమాజం తాలూకు చైతన్యం కూడా వుంది. కాకుంటే అది తాని తనని చాటుకోలేదు. ఎలుగెత్తి ప్రకటనలో, నినాదాలో ఇవ్వ లేదు. అయితే ఆ కారు వాసన మాత్రం వాటిని అంటిపెట్టుకునే వుంటూ వచ్చింది".

-కె.వి.రమణా రెడ్డి

"సాహిత్యానికి ప్రయోజనం ఉండాలనీ, సాహిత్యం జీవి తాన్ని నిశితంగా విమర్శించాలని , సాంఘిక న్యాయాన్నినాన్ని కోరే ప్రపంచ సాహిత్య వేత్తల కోవకు శ్రీ చాగంటి సోమ యాజులు గారు చేరుతారు. చాసో కథలను అనుకరించి, అనుసరించి రాసిన వారున్నారు. తస్కరించి భాష మార్పు చేసి ప్రచురించుకున్న వారున్నారు. కానీ చాసో కథలకు చాసో కథలే సాటి. చాసో కథలు చాసో రాయవలసిందే. అవి అనితర సాధ్యాలు. ఒకదానికి, ఇంకొకదానికి పోల్చి కనప డదు. ఒక్కొక్క కథ ఒకే రచయిత రచనలా అనే భ్రాంతి ని కలిగిస్తాయి. ఒక్కొక్క కథ ఒక్కొక్క భాష లో ఉంటుంది. ఉపమానాలు సహితం కథ వాతావరణం లోంచి ఉద్భవిస్తాయి. అంతర్గ ర్భితంగా అదర్శముంది, కథ గడ్డ వాస్తవికత తో నడు స్తుంది. చదివితే చాలదు. ... తిరిగి తిరిగి అధ్యయనం చెయ్య వల సిందే. ప్రతి వాక్యం, ప్రయోగించిన ప్రతి పదమూ సాబి.ప్రాయం గా తూచి వాడబడతాయి. అష్టోత్తర శత కథానికా రచయితలలో చాసో సామానులు ముగ్గురుండడం దుర్లభం."

-పురాణం సుబ్రహ్మణ్య శర్మ

"సులభం గా కనిపించిన చాసో కథల శైలి లో ఒక ప్రత్యేకత వుంది. వాటిలో "నేను" అనే పాత్ర తన స్వీయానుభవాన్ని చాలా ఆషామాషీ గా చెప్పినట్టు కనిపిస్తుంది. ఏ రైల్లోనో ప్రయాణం చేసేటప్పుడు అంతకు మునుపు పరస్పర పరిచయం లేని ప్రయాణీకులు ఆషామాషీగా ఏదో మాట్లాడుకుంటూ వుంటారు. ఒక ప్రయాణీకుడు కాలక్షేపం కోసమే అన్నట్టు స్వీయానుభవం ఏదో ఆషామాషీ గా చెప్తాడు. కాలక్షేపం కోసమే అన్నట్టు మనమూ వింటాం. ఆ చెప్పే మనిషి కల్పించిన చెప్పినట్టు గానీ, ఆలోచించి చెప్పినట్టు గానీ , కష్టపడి చెప్పినట్టు గానీ, వుండదు. వినే వాళ్ళను ఆ కట్టుకోవడానికి గానీ, ప్రభావితం చేయడానికి గానీ అతను ప్రయత్నం చేస్తున్నట్టు కూడా వుండదు. అతని మాటలూ, వాక్య నిర్మాణమూ, కంఠమూ అన్నీ సాదా మనుషుల సంభాషణ ధోరణి లో వుంటాయి. ఎక్కడా ఏ ఆవేశమూ వుండదు. అంతా ఆషామాషీ గా జరుగుతుం దన్నా మాట. కథ చదివినట్లో, విన్నట్లో వుండదు. రాయడానికి సులభమనిపించిన చాసో కథలన్నిటి లోనూ అంతో ఇంతో . ఈ ఆషామాషీ గుణం నాకు కనిపించింది".

-రాచమల్లు రామచంద్రా రెడ్డి

"సోట్లో బారెడు చుట్ట కళ్ల ముందు ప్రతిక్షణం ఆశయ మేఘాలను సృష్టిస్తూ వుంటుంది. లోతుకు పోయిన ఆ చిన్ని కళ్ళు చికిలించుకు చూస్తే, ఆ కళ్ళు వెనుక నుండి కమనీయానుభూతులెన్నో వ్యక్తా వ్యక్త రూపంలో దర్శనమిస్తాయి. ఆ చిన్న ముక్కు పల్చని పెదిమలు, ఒకటి కొకటికి ఎడం అవుతున్న పళ్ళు, వయో భారంతో ముందుకి వంగిన నుదురు, విస్తృతం కావడానికి తొందర పడుతున్న బట్టతల, పల్చటి కాయపారు శరీరం, ఆయనను చూస్తే, ఎత్తుపల్లాలను మరిచి పోయే ఆత్మీయ భావన, ఆయనతో క్షణం మాట్లాడితే, నిన్నటికి ఆపరేషన్ చేసి రేపటికి పురుడు పోసే ఒక వింత మార్క్సిస్ట్ డాక్టర్ మన ముందు ప్రత్యక్షమవుతాడు".

-కొండముది శ్రీరామచంద్రమూర్తి.

సాహిత్యానికి వున్న సామాజిక ప్రయోజనాన్ని గుర్తిస్తే తప్ప సామాజిక దృక్పథం అలవడదు. కళలు హృదయ వ్యాపారం అని గ్రహిస్తే తప్ప కళా వ్యవసాయ దారులు అనుభూతి పంట పండించడానికి ప్రయ త్నించరు. పై రెండు అంశాలను చాసో స్పష్టం గా గుర్తించారని ఆయన కథలు చదివితే తెలుస్తుంది. అనుభూతి అన్నంత మాత్రాన చైతన్యానికి స్థానం లేదనుకోవడం పొరపాటు. కళలు హృదయ సంస్కారం ద్వారా మాత్రమే మనుష్యులను చైతన్య వంతులను చేస్తాయి. అలా కాకపోతే సాహిత్యానికి, చౌక బారు ప్రచారా నికి తేడాయే లేదు. కళా కారుని చేతిలో చేవ వుండాలే కానీ అనుభూతి, చైతన్యం మధ్య వైరుధ్యమేమీ లేదు".

-సొదుం రామ్మోహన్

"మార్క్సిస్ట్ అవగాహనతో చాసో జీవిత విశ్లేషణ చేశాడు. మానవ జీవిత సమస్య కి మూలం ఆర్థిక సంబంధాలన్న మార్క్సిస్ట్ సూత్రాల్ని గ్రహించాడు. కాబట్టే ఆధునిక చింతనా పరుడిగా మాత్రమే గాక అభ్యుదయ పథ గామి కూడా అయ్యాడు, అందుకనే సాంఘిక ప్రయోజనం లేకుండా రచనలు చెయ్యడం వ్యర్థం అని గట్టిగా నమ్మాడు . చాసో కథా నికలు చదివిన ఎవడికేనా గానీ ఆయన తాత్విక ధోరణి తెలుస్తుంది. ఈయనని "అభ్యుదయ రచయిత" అని ఏ పాఠకు డైనా ఇట్టే చెప్పేస్తాడు. ఆ లక్షణాలు ఏమిటైందీ ఎవాళ్లా వివ రించనక్కరలేదు. అభ్యుదయ రచయిత కాకపోతే, అన్నీ కథ ల్లోనూ ఆర్థిక సంబంధాలు పూసల్లో దారంలా వుండడమేం? సాంఘిక ప్రయోజనం కూడా వుండాలి కదా? ఇకనేం? ఆ బాపతు రచయితే అని తీర్మానిస్తాడు. ఏ సిద్ధాంతానికీ కట్టుబడని రచయిత ఎవడూ వుండడు. అలా వున్నాం అనే వాళ్ళు "యధా స్థితి కి కంచుకోటలు". యధా స్థితి సిద్ధాంతానికి కట్టు బడ్డ వాళ్ళే. అది కల అయినట్టూ, సిద్ధాంతానికి లోబడ్డ వాళ్ళు కళ గాక ప్రచారం చేస్తున్నట్టు అంటారు, కళ ప్రచారాతీతం గా వుంటుందన్న భ్రమ తోటి. నిజానికి ఇదేమిటో అర్థం కావాలంటే, చాసో కథానికలు చదవాలి. చెయ్యి తిరిగిన రచనా వైశిష్ట్యం వల్ల ఈ కర్తవ్యాన్ని చాసో అనితర సాధ్యం గా నిర్వహించాడు".

-ఆర్వీయార్

"శైలి విషయంలో గురజాడకు అక్షరాల వారసుడు చాసో. పాత్రోచిత భాషా వైదుష్యం అడుగడుగునా ప్రదర్శిస్తాడు. ఈ నైశిత్యమూ, చైతన్యమూ గురజాడ వారసత్వం నుంచి పుణికి పుచ్చుకున్నవే. ఏ పాత్ర అయినా ఆ సందర్భంలో అచ్చంగా చాసో రాసినట్టు గాక అన్య రీతిగా మాటాడ్డానికి అవకాశమే లేదని పాఠకుడికి విశ్వాసం కుదురుతుంది.

ప్రతీ వాక్యమూ స్ఫుటంగా పరిత బుద్ధిలో స్థాపితమవుతుంది. సామాజికుల రహస్య వేదనలనూ, బాహ్యపు వర్తనలనూ, పాఠక హృదయంలో ఉద్వేగం చేస్తుంది. సామాజిక వాస్తవికతను ఆవిష్కరిస్తుంది. కథన రీతిలోనూ, సన్నివేశ నిర్మాణంసంవిధానంలోనూ, గోర్కీ చెహోవ్, తుర్గనీవ్ వంటి రష్యన్ మహా రచయితల ఫణితిని ఆకళింపు చేసుకున్నాడు. చాసో, స్టెండల్, ఫ్లాబర్ట్, మొపాసా వంటి ఫ్రెంచ్ రచయితల నుంచి శిక్షణ పొందాడు. చార్లెస్ డికెన్స్, గాల్స్ వర్దీ, జాక్ లండన్, సాకీ ల వంటి ఆంగ్ల భాషా రచయితల నుంచి ఎన్నో గడసరి పోకడలను స్వాధీనం చేసుకున్నాడు. ఉత్తమ శిల్పుల పోకడలను అధ్యయనం చేసి, అవగతం చేసుకుని, జీర్ణించుకుని రక్త నిష్టం చేసుకోడనం ద్వారా కథా సంవిధానంలో తనదైన ఒక విశిష్ట శిల్పాన్ని సంసిద్ధ పరచుకున్నాడు.

చాసో సృష్టించిన పాత్రలన్నీ సమాజ శ్రేణికి నమూనాలు. ఇలాంటి నమూనాలను సృష్టించే రచయిత సంఖ్యా బలాన్ని ఏనాటికీ పెంచుకోలేదు. గురజాడ వంటి ప్రజ్ఞా శాలి ఒక్క కన్యాశుల్కాన్నే రచించ గలిగాడు".

-ఆవంత్స సోమసుందర్


చాసో చెప్పిన అభ్యుదయ రచయితల సంఘం ఆరంభాలు-(1)

1942 సంవత్సరం ప్రారంభంలోనో మధ్యలోనో చదలవాడ పిచ్చయ్య మావూరు దిగబడ్డాడు. ముస్లిం టోపీ ఒకటి నెత్తిమీద పెట్టుకున్నాడు. సెట్టి ఈశ్వరరావూ అతనూ కలసి మా ఇంటికి వచ్చారు. "ఇదేంటీ? మహమ్మదీయ మతం పుచ్చుకొన్నావా?" అని అడిగాను. ఆయన మహమ్మదీయ మతం పుచ్చుకోలేదు. తలమీద తీవ్రమైన దెబ్బతగిలింది. ఆ దెబ్బకి మందు వేసుకుంటూ ఈ టోపీ పెట్టుకుంటూ తిరుగుతున్నాడు. ఆయనకి తలమీద దెబ్బ ఎందుకు తగిలింది? వాళ్ల స్వగ్రామంలో రైతు కూలీ సంఘం పెట్టాడు. ఆ రైతు కూలీ సంఘం వాళ్లు అస్పృశ్యులు. వాళ్లతో కలిసి, వాళ్లని సంఘటితపరిచి వాళ్లతో తిరుగుతూ గ్రామంలోనే ఓ సంఘం పెట్టాడు. వాళ్ల నాన్నకి చాలా కోపం వచ్చింది. మానమని ఎంత చెప్పినా మానలేదు. ఇంటికి వెళ్లగానే కర్రతో ఓ బాదు బాదేడు. ఆ దెబ్బతిని మరింత తీవ్రమైన పౌరుషం వచ్చి ఇల్లు వదిలేసేడు. దెబ్బకి కట్టుకట్టించుకుని, తను అనుకున్న పని చేసే విపరీతమైన పట్టుదలగల మనిషేమో అలాగే ఆ దెబ్బతోనే విజయనగరం వచ్చేశాడు. మేమందరం ఎక్కడికక్కడ అభ్యుదయ రచయితల సంఘం పెట్టాలనుకొంటున్నాం. అంటే ప్రొగ్రెసివ్ రచయితలందర్నీ కూడగట్టుకొని ఓ సంఘం ఏర్పాటు చేసే ప్రయత్నం. దానికాయనగారు నియోగించబడి విజయనగరం వొచ్చాడు. అది సెట్టి ఈశ్వరరావుకూ నాకూ అభిమానమైనదే. ఆ ఏర్పాటు మా వూళ్లోనే చెయ్యాలనే పట్టుదల ఈశ్వరరావుకీ ఉంది. నాకూ వుంది. మేం ఇద్దరు ప్రధానమైన వాళ్లమని చెప్పొచ్చు. కుర్రవాళ్లం. కాని ఈశ్వరరావూ నేను ఎంత చెప్పినా పిచ్చయ్య ఒప్పుకోలేదు. పిచ్చయ్య తెనాలిలోనే సభ పెట్టాలని నిర్ణయించేశాడు.

1943లో తెనాలిలో సభ చేసాం. ఈ సభ చేసినప్పటికి దానిలో వున్న సభ్యులందరం ముప్ఫై సంవత్సరాలలోపు వాళ్లమే. 30 ఏళ్లు దాటిన వాళ్లెవరూ లేరు. అధ్యక్షులుగా తాపీ ధర్మారావుగారిని పెట్టుకున్నాం. ఎంచేతా అంటే ఆయన వామపక్షానికి కాస్త మొగ్గుచూపిస్తున్న మనిషీ, కాస్త శాస్త్రీయమైన ఆలోచనాక్రమం వున్నవాడు కాబట్టీ తెనాలిలో ఆ సభ బాగానే జరిగింది. అన్ని జిల్లాల నుంచీ ఇంచుమించు వచ్చారు. అయితే రాయసీమ నుంచి ఎవరూ రాలేదు. అదేం విచిత్రమోగాని రాయలసీమలో భావకవుల్లేరు. అభ్యుదయ సంఘం స్థాపించిన నాటికి అభ్యుదయ రచయితలూ లేరు. ఎవరూ రాస్తున్న వాళ్లు లేరు. కాని ప్రతినిధులు వచ్చారు. మొత్తంమీద సభ బాగానే జరిగింది. వామపక్ష రచయితల సభ అని మేం పెట్టుకున్నాం. ప్రజాసాహిత్యం అన్నమాట కూడా దానికి తోడుగా వున్నది. అయితే మాకు సహకరించని వాళ్లు ఇద్దరు ప్రముఖులున్నారు. వాళ్లిద్దరూ బాగా సహకరిస్తారని మేం అనుకున్నాం. అందులో ఒకరి పేరు మా విజ్ఞప్తిలో ప్రధానంగా వేశాం. అతను శ్రీరంగం శ్రీనివాసరావు. రెండో వ్యక్తి కొడవటిగంటి కుటుంబ రావు. ఈ ఇద్దరూ మాకు తప్పకుండా సహకరిస్తార నుకుంటే వాళ్లు తప్పకుండా సహకరించలేదు.

తెనాలిలో సభ అయిపోయిన తర్వాత వాళ్లిద్దరితో పోరాడ్డానికి చెన్నపట్నం వెళ్లాం. శ్రీశ్రీ మీరు చేస్తున్నారు కదా నా కిష్టమే చెయ్యండి అన్నాడు. కాని తాను చేస్తాననలేదు. కుటుంబరావు రచయితలకి సంఘమెందుకు ఎవరి మానాన వాళ్లు రాసుకోండి అన్నాడు. తెనాలి సభలో ఓ తీర్మానం చేశాం. మహాప్రస్థానం అచ్చువెయ్యాలని. కాని శ్రీశ్రీగారు మా కెన్నో విషమ షరతులు పెట్టాడు. ఆ పుస్తకం అచ్చువెయ్యడం అసాధ్యం చేసిపెట్టాడు. సైజు ఇంతుండాలి. ఎక్కడా ఎప్పుడూ ఎవరూ వెయ్యనిసైజు. కాయితం ఫలానా కాయితం అంటూ! ఆ రోజుల్లో పుస్తకాన్ని మామూలుగా రూపాయికివ్వొచ్చు. కాని ఆయన పెట్టిన షరతుల పుస్తకం పది రూపాయల కూడా రాదు. వామపక్షాన వ్రాస్తున్న వాళ్లమంటు న్నాం. ప్రజల పక్షాన అంటున్నాం. ఇంత ఖరీదైన పుస్తకం పెట్టడం తప్పు అని ఎంత ఆర్గ్యూ చేసినా ఆయన ఒప్పుకోలేదు. ఆయన నాకు ఉత్తరం కూడా అలాగే రాశాడు. 'మీరూ మీరూ" అంటూ రాశాడు. మీరిది చేస్తారా అది చేస్తారా అంటూ రాశాడు. మేం అది చెయ్యలేక దానికో నమస్కారం పెట్టి ఊరుకున్నాం.

కుటుంబరావు మాత్రం మరుసటి సంవత్సరంలో మాతో చేరిపోయాడు. తరువాత సహకరించిన వాళ్లలో బుర్రా సుబ్రహ్మణ్యం ఒకడు. చెన్నపట్నం వాళ్లు తదితరులెవరూ మాకు సహకరించలేదు. తెనాలిలో మేం అంత సభ చేస్తే నార్ల వెంకటేశ్వరరావుగారు ఆంధ్రప్రభలో న్యూస్ వెయ్యలేదు. ఆగ్రహం వచ్చింది. ఆయన దగ్గరకెళ్లి అడిగాను. అప్పుడు వార్ టైమ్. యుద్ధకాలంలో పత్రికలు నాలుగే పేజీలు ఉండేవి. స్థలాభావం. ఎక్కడ వెయ్యం. బోల్డంత న్యూసొస్తున్నది. అంతర్జాతీయంగా యుద్ధ న్యూసులొస్తున్నాయి. మధ్యన మీకు మీ న్యూస్‌కి స్థలం ఎలా ఇవ్వగలం అన్నాడాయన. వెయ్యడానికి ఇష్టంలేక కాదు అన్నాడాయన.



రేపో ఎల్లుండో వేస్తానన్నాడు. సరే మంచిదే అని చెప్పి రెండ్రోజులు పాటు ఆంధ్రప్రభ చూశాం. న్యూస్‌రాలేదు! చెన్నపురి ఆంధ్ర మహాసభకి ఓ రెండు బిల్డింగులు వుండేవి. వాట్లో ఓ క్లబ్బు కింద ఉండేది. అక్కడికి తెలుగువాళ్లు చాలా మంది చేరేవారు. నార్లవారి ఆఫీసుకు పదేపదే వెళ్ళేం! సభ జరిగిన వారం రోజుల నాడు నేనాయనకు పెట్టిన ఇబ్బంది పడలేక అంగుళంన్నర న్యూస్ వేశాడాయన! ఆయన మాకు సభ్యుడుగా ఉంటాడనుకున్నాం. సభ్యుడుగా కూడా లేడు. ఇదీ అరసం ప్రారంభకథ! (మిగతా వచ్చే వారం)

(చాసో చెప్పగా వెలుగు రామినాయుడు రికార్డ్ చేసినది)

సంక్రాంతికి 'ఆప్కో' బంపర్ ఆఫర్లు

ఈ నెల 15 వరకు అన్ని వస్త్రాలపై 30 శాతం రాయితీ





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆప్కో వస్త్రాలయం ఈ ఏడాది వినియోగదారులకు బంపర్ ఆఫర్లు ప్రకటించింది. ఈమేరకు సంస్థ మేనేజర్ డి. విశ్వేశ్వరరావు విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలు తెలియచేశారు. అందరూ అత్యంత ఘనంగా నిర్వహించు కునే భోగి, సంక్రాంతి, కనుమ పండగలను పురస్కరించు కొని అన్ని వస్త్రాలపై 30 శాతం రాయితీ ఇస్తు న్నట్టు తెలిపారు. ఈ నెల 15 వ తేదీ వరకు ఈ అవకాశాన్ని వినియోగదారులు ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. నగరంలోని సిరిపురం వద్ద వీఎంఆర్‌డీఏ కాంప్లెక్స్, డైమండ్ పార్కు సమీపంలో గల తమ ఆప్కో షోరూంలో అన్ని రకాల వస్త్రాలను అందుబాటులోకి వుంచినట్టుతెలిపారు. కాటన్ చీరలు, వెంకటగిరి జరీ చీరలు, పోచంపల్లిల ఇక్కత్ పట్టు, రెడీమేడ్ షర్టులు, పంచెలు, లుంగాలు, టవళ్లు ఇలా అన్ని రకాల వస్త్రాలు వున్నట్టు తెలిపారు. వినియోగదారులకు సరసమైన ధరలకు, నాణ్యమైన వస్త్రాలు అందించేందుకు ఆప్కో కృషిచేస్తోందని తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



స్వాతి వాసంతి కల్చరల్ ఆధ్వర్యంలో...

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తెలుగు ప్రజలు పెద్దపండుగగా చేసుకునే సంక్రాంతి పండుగరోజు పశువులను పూజించడం, రైతులను గౌరవించడం అనాదిగా వస్తున్న ఆచారమని కాంగ్రెస్‌పార్టీ నగర అధ్యక్షుడు బెహరా బాస్కర్రావు తెలిపారు. ఆదివారం జలఉద్యానవనంలో స్వాతి వాసంతి కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో సంక్రాంతిసంబరాలు నిర్వహించారు. నగరాల్లో కనపడని పల్లె వాతావరణాన్ని, పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారు. గొబ్బెమ్మలు, బోగిమంటలు, హరిదాసుకీర్తనలు, రంగవల్లిలు, గంగిరెద్దు విన్యాసం, సంప్రాదాయ వస్త్రాల్లో అతిదులంతా పాల్గొని సందడిచేశారు. ఈ సంబరాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సంక్రాంతిపండుగ తెలుగువారి పండుగని ముఖ్యంగా ప్రభుత్వం ఈపండుగను అధికారికంగా జరపడం అభినందనీయమన్నారు. నగరంలో పల్లె వాతావరణం కనపడుతోందని ఆనందం వ్యక్తంచేశారు. నిర్వాహకుడు ఏవీఎస్ఎస్ నాగార్జున మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాలుగా సంస్థ వ్యవస్తాపకుడు కీ.శే.ఏవీ జగన్నాదరావు పట్నాయిక్ నిర్వహించగా గత రెండుసంవత్సరాల క్రితం తన తండ్రి మరణించగా అప్పటినుంచి తన కుటుంబసభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాకారులు,కవులు, క్రీడాకారులు, సంఘసేవకులకు అవార్డులు ప్రదానంచేసి పురస్కరించారు. ఈకార్యక్రమంలో ఏయూవీసీ జి నాగేశ్వర్రావు, అనకాపల్లి మాజీ మున్సిపల్‌చైర్మన్ కొణతాల జగన్, ఆగూరి లీలాకుమారీ, డాక్టర్లు స్వాతివాసంతి, అన్వేష్, బార్గవి, ఉమాగౌరీశంకర్రావు, అధికసంఖ్యలో అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.





విజయనగరం ఆర్సీఎం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



విజయనగరం, న్యూస్‌లీడర్ : ఇరవై ఐదు సంవత్సరాల అపార కలయికతో విద్యార్థులంతా ఆర్సిఎం పాఠశాలలో గత స్మృతులు తలచుకుని ఈ పాఠశాలకు ఎంతైనా మేలు చేయాలని వేయించి పాఠశాలకు సైకిల్ షెడ్డు డొనేషన్ ఇచ్చుటకు అందరూ అంగీకరించారు. ఈ పాఠశాలల్లో గతంలోనూ ఉన్న ఉపాధ్యాయు లను ఘనంగా సత్కరించారు. ఈ విధముగా తరువాత విద్యార్థులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని భావించారు పూర్వ విద్యార్థులకు అని బంకపల్లి శ్రీను నాయకత్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో అన్నా మేరియ ముద్దుకృష్ణ, జిజికె మూర్తి, రమణమూర్తి, జోషఫ్ మరియ దాస్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ముగిసిన అప్పన్న దీక్షలు



సింహాచలం, న్యూస్‌లీడర్ : సింహాద్రి అప్పన్న చందన దీక్షలు ఘనంగా ముగిసాయి. భక్తుల హరినామ స్మరణల మధ్య సింహగిరి మారుమ్రోగింది. 32 రోజుల నృసింహదీక్షలు నేటితో ముగిసాయి. వేలాది మంది దీక్ష దారులు విరమణకు తరలివొచ్చారు. ముఖ్యంగా గిరిజనులు ఈ సారి వొండలాదిగా దీక్షలు వేశారు. దీక్షల విరమణ సందర్భంగా సింహాచలం దేవస్థానం భారీ ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఉచిత ప్రసాద, భోజన సదుపాయాలను కల్పించింది. విరమణ ప్రాంగణంలో స్వామివారి కళ్యాణం, పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈ.ఓ.రామచంద్రమోహన్, ఏఈవోలు రాఘవకుమార్, కృష్ణమాచార్యలు, ప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.



7 సార్లు చందన దీక్షలు చేపట్టిన బొంజన్న, ముంచింగ్ పుట్టు మండలం, పెదగుడా

ఉత్సాహంగా సీఐఎస్ఎఫ్ వాక్‌థాన్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ ఫోర్స్ సీఐఎస్ ఎఫ్ గోల్డెన్ జూబ్లీ ఇయర్ సెలబ్రేషన్స్ విశాఖ సీఐఎస్ఎఫ్ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బీచ్‌రోడ్డులో సీఐఎస్ఎఫ్ వాకథాన్‌ను నిర్వహించింది. వాకథాన్‌ను పోర్టు చైర్మన్ ఎంటి కృష్ణబాబు ప్రారంభించారు. సీఐఎస్ ఎఫ్, సీఆర్ పీఎఫ్, ఐటిబిపి, ఆర్పీఎఫ్, కోస్ట్ గార్డు, మెరైన్ పోలీస్, ఐబి, స్థానిక పోలీసులు సుమారు 2 వేల మంది వాకథాన్ లో పాల్గొన్నారు. 1969లో 3 బెటాలియన్లతో ప్రారంభమైన సీఐఎస్ ఎఫ్ నేడు 1 లక్షా 50 వేల మంది సిబ్బందితో దేశంలోని కీలకమైన పరిశ్రమల రక్షణబాధ్యతను నిర్వహిస్తోందని పోర్టు చైర్మన్ కృష్ణబాబు వెల్లడించారు. దేశంలోని కీలకమైన మౌలిక అంశాల రక్షణలో సీఐఎస్ ఎఫ్ పోషిస్తున్న పాత్ర ప్రశంశనీయమైనదని కృష్ణబాబు కితాబునిచ్చారు. 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సీఐఎస్ఎఫ్ అధికారులు సిబ్బందికి పోర్టు చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐఎస్ ఎఫ్ కమాండెంట్ జయప్రకాష్ ఆజాద్, హెచ్ పీసీఎల్, ఎన్టీపీసీ అధికారులు పాల్గొన్నారు. పోర్టు డిప్యూటీ చైర్మన్ పీఎల్ హరనాధ్, సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు సిబ్బంది వాకథాన్‌లో పాల్గొన్నారు.



ఐఏఎస్ అధికారి అంటే క్షణం తీరిక లేకుండా గడుపుతారు. అదనపు బాధ్యతలు ఊపిరాడని వ్వని పనులు. ఇక కేంద్ర సర్వీసుల్లో ఉన్న వారికి అదనపు బాధ్యతలు నిత్యం ప్రయాణాలు. ఇంత బిజీగా ఉన్న కొందరు అధికారులు తమకు అవకాశం వచ్చినప్పుడు సిబ్బందిలో ఉత్తేజాన్ని కలించాలి అనుకున్నప్పుడు అందరిలో ఒకిరిగా కలిసి పోయి సరదాగా గడుపుతారు. విశాఖ పట్నం పోర్టు చైర్మన్ ఎంటి కృష్ణబాబు సైతం తన బిజీ షెడ్యూల్ ను కాసేపు పక్కన పెట్టి అందరితో కలిసి స్టెప్పులు వేశారు. కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథి స్టెప్పులు వేయడంతో చుట్టూ ఉన్న వారిలో ఎనలేని ఉత్సాహం పెల్లుబికింది. దీంతో అందరూ స్టెప్పులు వేయడంతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

జాతీయ పురస్కారానికి

కంచరపాలెం నిర్మాత దరఖాస్తు ?



ఇండియాలో నిర్మాణం జరిగే ప్రతి సినిమాకు కూడా జాతీయ అవార్డుల కోసం పోటీ పడే అర్హత ఉంటుంది. కాని తెలుగులో నిర్మాణం జరిగిన 'కేరాఫ్ కంచరపాలెం' చిత్రాన్ని మాత్రం జాతీయ అవార్డుల్లో పోటీ పడేందుకు కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ అనుమతించలేదు. కారణం ఆ చిత్రాన్ని నిర్మించింది ఒక ఎన్నారై అవ్వడం. ఇండియాకే చెందిన ప్రవీణ పరుచూరి చాలా సంవత్సరాల క్రితం యూఎస్ లో సెటిల్ అయ్యింది. ఆమె సినిమాలపై అభిరుచితో 'కేరాఫ్ కంచరపాలెం' చిత్రంను నిర్మించడంతో పాటు నటించింది. ఎన్నారై నిర్మించిన సినిమాలను జాతీయ అవార్డుల జాబితాలోకి పరిగణలోకి తీసుకోలేం అంటూ కేంద్ర మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ శాఖకు చెందిన అధికారులు గతంలో ప్రవీణ పరుచూరి చేసుకున్న దరకాస్తును తిరస్కరించారు. ఈ విషయాన్ని లైట్ తీసుకోకుండా ప్రవీణ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. కేటీఆర్ దృష్టికి తీసుకు వెళ్లింది. తెలుగు సినిమాకు జరిగిన అన్యాయంపై కేటీఆర్ స్పందించాడు. రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ మరియు అరుణ్ జైట్లీలను ట్యాగ్ చేసి కేరాఫ్ కంచరపాలెంకు మద్దతుగా ట్వీట్ చేశాడు. కేటీఆర్ ట్వీట్ తో రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ వెంటనే ప్రవీణకు 'కేరాఫ్ కంచరపాలెం' చిత్రంకు జాతీయ అవార్డుల పోటీలో నిలిచేందుకు అనుమతిస్తున్నట్లుగా చెప్పుకొచ్చాడు. దాంతో జాతీయ అవార్డుల పోటీ కోసం నిర్మాత వెంటనే దరకాస్తు చేసుకున్నారు.

యాత్ర అంత తక్కువగానా?

బయోపిక్ లకు తెలుగులో మంచి ఆధరణ లభిస్తోంది. గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మహానటి' చిత్రం మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. తాజాగా విడుదలైన 'ఎన్టీఆర్ కథానాయకుడు' ఆకట్టుకుంది. భారీ అంచనాల నడుమ రూపొందిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి బయోపిక్ 'యాత్ర' కూడా విడుదలకు సిద్ధం అవుతుంది. ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది. తాజాగా ఎడిటింగ్ పూర్తి అయినట్లుగా తెలుస్తోంది. ఎడిటింగ్ పూర్తి అయిన తర్వాత ఈ చిత్రం నిడివి 1 గంట 57 నిమిషాలుగా నిర్ణయించారు. ఈమధ్య కాలంలో సినిమాలు ఎక్కువగా రెండు గంటలకు కాస్త అటు ఇటుగానే ఉంటున్నాయి. అయితే పెద్ద సినిమాలు స్టార్ హీరోల సినిమాలు మాత్రం రెండున్నర గంటలు ఉంటున్నాయి. కొన్ని మూడు గంటలకు కాస్త తక్కువ కూడా ఉంటున్నాయి. కాని యాత్ర సినిమా మాత్రం రెండు గంటలకు తక్కువగా ఉండటం కాస్త ఆశ్చర్యంకు గురి చేస్తుంది. బయోపిక్ అంటే చాలా మ్యాటర్ ఉంటుంది. మరి రెండు గంటల్లో దర్శకుడు మహి ఏం చూపించాడో చూడాలి. ఇక ఈ చిత్రం కోసం పెంచల్ దాస్ తో ఒక పాటను రాయించారు. సినిమా ముగిసిన తర్వాత వచ్చే ఈ పాట వైఎస్ అభిమానులను కదిలించేలా ఉంటుందట. తప్పకుండా ఆ పాటతో ఆయన అభిమానులు కదిలి పోయి కన్నీరు పెట్టుకోవడం ఖాయం అంటూ చిత్ర యూనిట్ సభ్యులు చాలా నమ్మకంగా చెబుతున్నారు.



పొంగల్ విజేత అజిత్



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ను ఢీ కొట్టే సత్తా కోలీవుడ్ లో మరెవ్వరికి లేదనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అద్బుతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న రజినీకాంత్ దాదాపు 27 ఏళ్లుగా తన ప్రతి సినిమాతో కూడా అద్బుతమైన వసూళ్లను సాధిస్తూ వస్తున్నాడు. తన ఫ్లాప్ చిత్రాలతో కూడా భారీగా వసూళ్లు దక్కించుకున్న ఘనత కేవలం రజినీకాంత్ కే దక్కింది. ఈ పాతికేళ్ల కాలంలో రజినీకాంత్ ను ఏ హీరో కూడా బీట్ చేయలేక పోయాడు. రజినీకాంత్ సినిమాల కంటే ఎక్కువ కలెక్షన్స్ ను విజయ్ అజిత్ సాధించి ఉండవచ్చు కాని రజినీకాంత్ తో పోటీ పడ్డ సమయంలో మాత్రం ఎవరు కూడా సూపర్‌స్టార్‌ను బీట్ చేయలేక పోయారు. ఇన్నాళ్లకు రజినీకాంత్‌ను అజిత్ తన 'విశ్వాసం' చిత్రంతో బీట్ చేశాడు. సంక్రాంతి కానుకగా వచ్చిన 'పేట' మరియు 'విశ్వాసం' చిత్రాలు ఒకే రోజున విడుదల అయిన విషయం తెల్సిందే. రెండు సినిమాలకు కూడా పాజిటిక్ టాక్ దక్కింది. రెండు చిత్రాల్లో కూడా మాస్ ఎలిమెంట్స్ భారీ స్థాయిలో ఉండటంతో తమిళ ఆడియన్స్ పండుగ చేసుకుంటున్నారు. బయట కలెక్షన్స్ వదిలేస్తే తమిళనాడు బాక్సాఫీస్ వరకు తీసుకుంటే మాత్రం అజిత్ పై చేయి సాధించినట్లుగా ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. 1992లో రజినీకాంత్ మరియు కమల్ హాసన్ లు బాక్సాఫీస్ వద్ద ఢీ కొట్టారు. ఆ పోటీలో కమల్ హాసన్ నటించిన మూవీ పై చేయి సాధించింది. అయితే అప్పటి నుండి మళ్లీ ఎప్పుడు కూడా రజినీకాంత్ నెం.2కు పడిపోలేదు. కాని ఇప్పుడు అజిత్ వల్ల నెం.2కు పడిపోయాడు. తమిళనాడు వ్యాప్తంగా రెండు సినిమాలు భారీగానే వసూళ్లు రాబడుతున్నప్పటికి అజిత్ విశ్వాసం మాత్రం ఇంకాస్త బెటర్ గా రాబడుతోంది. దాంతో అజిత్ ఈ సంక్రాంతికి విజేతగా ఫ్యాన్స్ సంబురాలు చేసుకుంటున్నారు. అయితే ప్రపంచ వ్యాప్తంగా కలెక్షన్స్ చూసుకుంటే మాత్రం పేటకు ఎక్కువ వస్తున్నట్లుగా తెలుస్తోంది.

నందమూరి ఫ్యాన్స్ దిల్ ఖుష్!



స్టార్ హీరోల సినిమాలు విడుదల అవుతున్నాయంటే హీరోల కంటే డై హార్డ్ ఫ్యాన్స్ కు ఎక్కువ టెన్షన్ గా ఉంటుంది. ఎందుకంటే సినిమా బాగుంటే సరే.. అటూ ఇటూ అయితే యాంటి ఫ్యాన్స్ ఏకేస్తారు కాబట్టి. ఈమధ్య ఫ్యాన్స్ కు తమ అభిమానం మరింతగా ఎక్కువై అవతలి వర్గం హీరో సినిమా బాగున్నా.. బాగాలేకపోయినా ఏదో ఒక పాయింట్ ను దొరకబుచ్చుకొని ట్రోలింగ్ చేయడం మొదలు పెడుతున్నారు. గతంలో మహేష్.. పవన్ ఫ్యాన్స్ మధ్య ఇలాంటి హంగామా జరిగిన సంగతి అందరికీ తెలిసిందే. తాజాగా సంక్రాంతి రిలీజుల్లో మెగా – నందమూరి ఫ్యాన్స్ మధ్య ఇదే సీన్ రిపీట్ అవుతోంది. సంక్రాంతి సీజన్లో మొదట 'ఎన్టీఆర్ కథానాయకుడు' రిలీజ్ అయింది. సినిమాకు బ్యాడ్ టాక్ అయితే రాలేదుకానీ కొందరు మెగా ఫ్యాన్స్ 'కథానాయకుడు' సినిమాను టార్గెట్ చేస్తూ ట్రోలింగ్ మొదలుపెట్టారు. బాలయ్య గెటప్ ను మాయావతి తో పోల్చడం లాంటి మీమ్స్ ఎన్నో తయారు చేసి నందమూరి ఫ్యాన్స్‌ను గట్టిగా తగులుకున్నారు. కట్ చేస్తే రెండు రోజులు గడిచాయి. చరణ్ నటించిన 'వినయ విధేయ రామ' రిలీజ్ అయింది. దీంతో బోయపాటి క్రియేటివిటీ దెబ్బకు నందమూరి ఫ్యాన్స్ కు పెద్ద బ్రహ్మాస్త్రం దొరికింది. దీంతో ఇప్పుడు నందమూరి ఫ్యాన్స్ లో ఒక సెక్షన్ ఇప్పుడు ఈ సినిమాను టార్గెట్ చేస్తూ ట్రోలింగ్ మొదలుపెట్టేసింది. తమ అభిమాన హీరో సినిమాను ట్రోలింగ్ చేసినందుకు ఇప్పుడు బదులు తీర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఓవరాల్‌గా చూస్తే తమ హీరో సినిమా ఫ్లాప్ అయినందుకు.. కలెక్షన్స్ తక్కువ ఉన్నందుకు దిగులు కంటే పోటీలో ఉన్న హీరో సినిమా బాల్చీ తన్నేసినందుకు దిల్ ఖుష్ గా ఉంది ఇరువర్గాల ఫ్యాన్స్ కు. ఫ్యాన్స్ కు తమ హీరో సినిమా ఫలితం విషయంలో నిరాశ.. యాంటి ఫ్యాన్స్ కు మాత్రం సంక్రాంతి పండగ లా ఉంది! ఇదంతా చూస్తుంటే తమిళ స్టార్ హీరోల ఫ్యాన్స్ పైత్యం మనవాళ్ళకు పూర్తిగా అంటుకున్నట్టుగా ఉందని నెటిజనులు కామెంట్ చేస్తున్నారు.

కాసనోవా అవతారంలో రౌడీ హీరో



విజయ్ దేవరకొండ ప్రస్తుతం భరత్ కమ్మ దర్శకత్వంలో 'డియర్ కామ్రేడ్' సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా పూర్తి కాగానే క్రాంతి మాధవ్ దర్శకత్వంలో తన నెక్ట్స సినిమా చేసేందుకు రంగం సిద్ధం అవుతోంది. ఈ సినిమా ఎప్పుడో సెట్స్ మీదకు వెళ్ళాల్సి ఉంది కానీ అనుకోని కారణాల వల్ల డిలే అయింది. మరో రెండు నెలల్లో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలు పెడతారట. ఇదిలా ఉంటే ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పాత్ర గురించి ఒక ఇంట్రెస్టింగ్ అప్డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో విజయ్ ఒక ప్లేబాయ్ లా ఉండే పాత్రలో నటిస్తున్నాడట. విజయ్ తన కెరీర్లో ఇలాంటి పాత్ర పోషించడం మొదటిసారి. ఇలా ప్లేబాయ్ గా ముగ్గురు హీరోయిన్లు రాశి ఖన్నా.. ఐశ్వర్య రాజేష్.. కాథరిన్ ట్రెసా లతో రొమాన్స్ చేస్తాడట. 'అర్జున్ రెడ్డి' లో విజయ్ రొమాన్స్ షేడ్ ను ప్రేక్షకులు ఆల్రెడీ చూశారు కాబట్టి ఈసారి ఈ సినిమాలో ఫుల్ ఫ్లెడ్జ్ గా చూడొచ్చన్నమాట. విజయ్ ఎంపిక చేసుకుంటున్న అన్ని సినిమాలు ఒక మోడరన్ టచ్ తో ట్రెండీగా ఉంటాయి. ఈ సినిమా కథ కూడా అలా యంగ్ జనరేషన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఉంటుందట. దర్శకుడు క్రాంతి మాధవ్ తో 'మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు' లాంటి అభిరుచి కల సినిమాను నిర్మించిన ప్రొడ్యూసర్ క్రాంతి కుమార్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**